ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


బుధవారం 22 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 290 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వివాదాస్పదంగా ఏకశిలానగర్ భూముల వివాదం









# యూనీలీవర్‌తో.. బోణీ..

## పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ పరిశ్రమ విస్తరణ

**హైదరాబాద్, జనవరి 21 (అక్షరం న్యూస్)**

కొత్తగా సీసా మూతల యూనిట్ ఏర్పాటుకు సిద్ధం.. దావోస్ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వ తొలి ఒప్పందం కామారెడ్డిలో స్థలం ఇస్తామన్న సీఎం.. మెఘా రూ.15 వేల కోట్ల పెట్టుబడులు.. 3 ఒప్పందాలు.. పంప్డ్, ఎనర్జీ స్టోరేజీ, పర్యాటకంలో ప్రాజెక్టులు.. 500 కోట్లతో స్కైరూట్ రాకెట్ తయారీ కేంద్రం పలువురు పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్చలుదావోసలో పెట్టుబడుల సాధనలో తెలంగాణ ప్రభుత్వం బోణీ కొట్టింది. విస్తరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణలో రెండు తయారీ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని యూనీ లీవర్ కంపెనీ తెలిపింది. తెలంగాణలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామనిబీ సీసా మూతలు ఉత్పత్తి చేయడానికి కొత్త తయారీ యూనిట్ పెడతామని ప్రకటించింది. యూనీ లీవర్ ఉత్పత్తులు ఎక్కువగా ద్రవ రూపంలో సీసాల్లో అమ్ముడవుతున్నాయి. ప్రస్తుతం బాటిల్ క్యాప్‌లను ఇతర ప్రాంతాల

మిగతా 2లో..



## రియల్టర్ అనుచరుడిపై ఎంపీ

# ఈటల దాడి

**ప్లాట్లు కొన్నవారిని ఇబ్బంది పెడుతున్నారంటూ కొట్టిన వైనం ఆపై దాడికి దిగిన ఎంపీ అనుచరులు.. ఇద్దరికి గాయాలు పోలీసులకు బాధితుల ఫిర్యాదు.. ధర్మాన్ని కాపాడేందుకే: ఈటల**



**హైదరాబాద్, జనవరి 21 (అక్షరం న్యూస్)**

సుదీర్ఘ రాజకీయ జీవితంలో సౌమ్యుడిగా పేరున్న బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్.. ఆవేశానికి లోనయ్యారు. పేద ప్రజలు కొనుక్కున్న స్థలాల్లో ఇల్లు కట్టుకునేందుకు వారికి అనుమతులు రాకుండా ఇబ్బంది పెడుతున్నారంటూ ఓ రియల్ వ్యాపారి అనుచరుడిపై చేయి చేసుకున్నారు. ఆ వెంటనే ఈటల అనుచరులు కూడా అతనిపై దాడికి పాల్పడ్డారు. దీంతో అతనికి తీవ్రగాయాలయ్యాయి. మంగళవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పోచారం మునిసిపల్ పరిధిలోని కొర్రెముల ఏకశిలానగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్లాట్ల బాధితుల తరఫున ఎంపీ ఈటల రాజేందర్ మంగళవారం స్థల పరిశీలనకు వెళ్లారు. ఆ సమయంలో వెంచర్‌లోనే ఉన్న సదరు రియల్ వ్యాపారి అనుచరులను గమనించిన బాధితులు.. తమను ఇబ్బందులకు గురి చేస్తున్నది వారేనంటూ ఎంపీకి చూపించారు. దీంతో ఈటల ఆవేశంతో వేగంగా వెళ్లి రియల్ వ్యాపారి అనుచరుడు రఫీక్ చెంప చెళ్లుమనిపించారు. వెంటనే ఈటల చుట్టూ ఉన్న ఆయన అనుచరులు కూడా ఆగ్రహంతో రఫీక్‌తోపాటు మరో వ్యక్తి గ్యార ఉపేందర్‌పైనా దాడి చేశారు. ఈ దాడిలో రఫీక్, ఉపేందర్‌లకు గాయాలయ్యాయి. రఫీక్‌కు తీవ్ర గాయాలు కావడంతో

## అర్హులందరికీ రేషన్ కార్డులు,

# ఇందిరమ్మ ఇళ్లు

### గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోండి: భట్టి





**హైదరాబాద్, జనవరి 21 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. గతంలో ఈ పథకాలకు దరఖాస్తు చేసుకోనివారు ఇప్పుడు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మంగళవారం ప్రారంభమైన గ్రామసభలపై సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం, తుమ్మల, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి, సీతక్క, సీఎస్ శాంతికుమారి కూడా సమీక్షలో పాల్గొన్నారు.

మిగతా 2లో..

## విశ్వవిద్యాలయాలు

# కేంద్రం గుప్పిట్లోకి!



- -యూజీసీ ముసాయిదా అభ్యంతరకరం
- -రాష్ట్రాల హక్కులను హరించడమే
- -కేంద్రానికి లేఖ రాయనున్న ప్రభుత్వం
- -వీసీల నియామకాల్లో పాత్రే ఉండదు
- -ప్రొఫెసర్ల నియామకాల్లో మార్పులు
- -ముసాయిదాపై ముఖ్యమంత్రికి నివేదిక

**హైదరాబాద్, జనవరి 21 (అక్షరం న్యూస్)**

విశ్వవిద్యాలయాల్లో సంస్కరణల కోసం 'యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)' రూపొం దించిన ముసాయిదాను వ్యతిరేకించాలని

మిగతా 2లో..

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు

# గుండెపోటు



**హైదరాబాద్, జనవరి 21 (అక్షరం న్యూస్)**

తెలంగాణ మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గుండెపోటుకు గురైయ్యారు. డెహ్రాడూన్ పర్యటనలో ఆయనకు గుండెపోటు వచ్చింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ను స్థానిక ఆసుపత్రిలో అడ్మిట్ చేయించారు. వైద్యులు అత్యవసర పరీక్షలు నిర్వహించి పద్మారావుకు స్టంట్ వేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పద్మారావు గౌడ్‌కు గుండెపోటు వచ్చిందన్న కథనాలతో

మిగతా 2లో..

## నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్వహణ

# ఏపీకి ఇవ్వం

### తెలంగాణ నీటిపారుదల శాఖ సెక్రటరీ రాహుల్ బొజ్జా



**హైదరాబాద్, జనవరి 21 (అక్షరం న్యూస్)**

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వహణ ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వబోమని తేల్చి చెప్పినట్లు తెలంగాణ నీటిపారుదల శాఖ సెక్రటరీ రాహుల్ బొజ్జా స్పష్టం చేశారు. అలాగే నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పర్యవేక్షణ బాధ్యతల నుంచి సీఆర్పీఎఫ్‌ను విరమించాలని కోరామన్నారు. అలాగే శ్రీశైలం డ్యాం సేఫ్టీ మీద సైతం చర్చించినట్లు ఆయన వివరించారు.

## జీహెచ్ఎంసీ మేయర్‌కు పదవీ గండం

బీఆర్ఎస్ కీలక నిర్ణయం

2లో..



## ఆ రంగంలో కొత్తగా 5 లక్షల

# ఉద్యోగాలు

### గుడ్ న్యూస్ చెప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

2లో..



# ఆ రంగంలో కొత్తగా 5 లక్షల ఉద్యోగాలు

**హైదరాబాద్, జనవరి 21 (అక్షరం న్యూస్)**

విద్యుదుత్పత్తిలో బొగ్గు వినియోగం దాదాపుగా తగ్గినా, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లడం వల్ల బొగ్గు రంగం రాబోయే కొన్నేళ్లలో ఐదు లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు నైపుణ్యాభివృద్ధి, సామర్థ్యం పెంపుదలపై రాష్ట్రాలు దృష్టి సారించాలని కోరారు. ఒడిశాలోని కోణార్క్‌లో జరిగిన ఓ జాతీయ సదస్సులో కిషన్ రెడ్డి ప్రసంగించారు. దేశానికి ఏడాదికి 2 బిలియన్ టన్నుల బొగ్గు అవసరమని, 2040 నాటికి డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అన్నారు. థర్మల్ పవర్ డిమాండ్‌లో 72 శాతం ఫలించిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 2014తో పోలిస్తే బొగ్గు ఉత్పత్తి 76 శాతం పెరిగి 2024 నాటికి 997 మిలియన్ టన్నులకు చేరుకుందన్నారు. '2030 నాటికి 1.5 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ బొగ్గు ఉత్పత్తి విలువ దాదాపు రూ.1.86 లక్షల కోట్లు. కోల్ రంగం %+ఞా%లో 2 శాతం సహకరిస్తుంది' అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.8,500 కోట్లతో కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టును ప్రారంభించిందని కిషన్ రెడ్డి తెలిపారు. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ గనుల అన్వేషణను ప్రోత్సహించడానికి ఇప్పటివరకు 329 ప్రాజెక్టులకు నిధులు సమకూర్చిందని పేర్కొన్న కిషన్ రెడ్డి, ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడానికి , ఇలాంటి ట్రస్టులను ఏర్పాటు చేయడానికి నిధులను ఉపయోగించాలని రాష్ట్రాలను కోరారు.

అక్రమ మైనింగ్‌ను నిరోధించేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అక్రమ మైనింగ్‌ను అరికట్టేందుకు కేంద్రం మైనింగ్ నిఘా వ్యవస్థను ప్రారంభించిందని, దీనిని అరికట్టేందుకు రాష్ట్రాల సహకారం తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు. గనుల రవాణా బిడ్డింగ్ ద్వారా 2015లో రూ.55,636 కోట్లు రాగా, 2024లో రాయల్టీ రూపంలో రాష్ట్రాలకు రూ.2.69 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. కీలకమైన ఖనిజాల అన్వేషణలో దేశం త్వరలో గ్లోబల్ లీడర్‌గా అవతరించనుందని కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు అలాగే ఖనిజాలను పొందడానికి దేశం ప్రపంచ బిడ్‌లలో పాల్గొంటున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

# విశ్వవిద్యాలయాలు కేంద్రం గుప్పిట్లోకి!

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ముసాయిదా అమల్లోకి వస్తే విశ్వవిద్యాలయాలు కేంద్రం గుప్పిట్లోకి వెళతాయని ఆందోళన చెందుతోంది. ఇది తీవ్ర అభ్యంతరకరంగా ఉందంటూ కేంద్రానికి లేఖ రాయనుంది. రాష్ట్రాల హక్కులను హరించడానికే కేంద్రం ప్రభుత్వం ఈ ముసాయిదా రూపొందించినట్లుగా ఉందని ఆరోపిస్తోంది. యూజీసీ తాజాగా రూపొందించిన ముసాయిదాపై అభిప్రాయాలను తెలియజేయాలంటూ పబ్లిక్ డొమైన్‌లో ఉంచింది. ఇప్పటికే కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా దీన్ని వ్యతిరేకించాలని నిర్ణయించింది. యూజీసీ ప్రతిపాదించిన ముసాయిదా అమల్లోకి వస్తే.. వర్సిటీల్లో చాలా మార్పులు వస్తాయి. ముఖ్యంగా ఉపకులపతు(వీసీ)ల నియామకాల్లో రాష్ట్రాలకు ఎలాంటి అధికారం ఉండదు. ప్రస్తుత విధానం ప్రకారం.. వీసీల నియామకాలకు తొలుత ప్రభుత్వం నుంచి ఒకరు, యూనివర్సిటీ నుంచి ఒకరు, యూజీసీ నుంచి మరొకరు సభ్యులుగా సెర్చ్ కమిటీలు ఏర్పాటు చేస్తారు. సెర్చ్ కమిటీ వీసీ పోస్టుల కోసం ఐదుగురి పేర్లతో జాబితాను ప్రభుత్వానికి పంపిస్తుంది. వాటిని పరిశీలించిన తర్వాత ప్రభుత్వం గవర్నర్ ఆమోదానికి పంపిస్తుంది. గవర్నర్ ఆమోదం తర్వాత వీసీని నియమిస్తూ నోటిఫికేషన్ జారీ చేస్తారు. కానీ, తాజా ముసాయిదా ప్రకారం.. వీసీల నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పాత్ర ఉండదు. సెర్చ్ కమిటీల్లో యూజీసీ నుంచి ఒకరు, వర్సిటీ నుంచి ఒకరు, గవర్నర్ సూచించే మరో వ్యక్తి ఉంటారు. కమిటీ తన ప్రతిపాదనలను నేరుగా గవర్నర్‌కు పంపిస్తే, గవర్నర్ వీసీని ఎంపిక చేస్తారు. ఇక వీసీలుగా ఎవరిని నియమించాలనే విషయంలోనూ యూజీసీ మార్పులు చేయాలని నిర్ణయించింది. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం.. వీసీ పోస్టుకు అర్హత సాధించాలంటే కనీసం 10 ఏళ్ల పాటు ప్రొఫెసర్‌గా పనిచేసిన అనుభవం ఉండాలి. కానీ, ముసాయిదాలో దీన్ని తొలగించారు. వీసీ పోస్టు కోసం పారిశ్రామికవేత్తలతో పాటు మేధావులు, పరిశోధనా ప్రతిని?ధులు, పాలనా అనుభవం ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. అంటే వర్సిటీల్లో పనిచేయనివారు, ప్రొఫెసర్లు కానివారు ఎవరైనా వీసీలుగా ఎంపికయ్యే అవకాశం ఉంటుంది.

ప్రొఫెసర్ల నియామకాల్లోనూ..

ముసాయిదాలో మరో ప్రధాన అంశం.. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల నియామకాల్లో మార్పులు. ప్రస్తుతం ఈ పోస్టులకు అర్హత సాధించాలంటే ఒకే సబ్జెక్టులో పీజీ, పీహెచ్‌డీ చేసి ఉండాలి. తాజా ముసాయిదా ప్రకారం.. గ్రాడ్యుయేషన్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, పీహెచ్‌డీ చేసిన సబ్జెక్టుతో ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాధించే అవకాశం ఉంది. అలాగే కాంట్రాక్టు పద్ధతిలో బోధన సిబ్బందిని గరిష్ఠంగా ఆరు నెలల కంటే ఎక్కువ కాలం నియమించకూడదని పేర్కొన్నారు. యూజీసీ ముసాయిదాను విద్యావేత్తలు వ్యతిరేకిస్తున్నారు. వర్సిటీలను తమ అధీనంలోకి తీసుకొనే దిశగా కేంద్రం అడుగులు వేస్తోందని ఆరోపిస్తున్నారు.

# యూనీలీవర్‌తో బోణీ..

వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచ దిగ్గజ కంపెనీగా యూనీలీవర్‌కు పేరుంది. మన దేశంలో హిందుస్థాన్ లీవర్ పేరిట వ్యాపారాలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ఉన్న వ్యాపార అవకాశాలను సీఎం రేవంత్ వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలు, నైపుణ్యమున్న మానవ వనరులు, ప్రభుత్వ ప్రోత్సాహాలను తెలిపారు. దక్షిణ భారత దేశంలోని అన్ని రాష్ట్రాలకూ తెలంగాణ వారధిగా ఉంటుందని, అనుకూల వాతావరణంతోపాటు తూర్పు, పడమరన ఉన్న మిగతా రాష్ట్రాలకు ముఖ ద్వారంగా ఉంటుందని అన్నారు. తెలంగాణలో వినియోగ వస్తువులకు భారీ మార్కెట్ ఉందని, సులభతర వ్యాపార విధానాలు అదనపు బలమని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2050 విజన్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళిక ప్రపంచంలో అత్యుత్తమంగా అందరినీ ఆకర్షిస్తోందన్నారు. దాంతో, తెలంగాణలో వ్యాపారాల విస్తరణకు, కొత్త యూనిట్ ఏర్పాటుకు యూనీ లీవర్ ముందుకొచ్చింది. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎంవో ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పెట్టుబడుల ప్రోత్సాహ విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. రాష్ట్రంలోనే సీసా మూతలను ఉత్పత్తి చేస్తే దిగుమతి అవసరం ఉండదని కంపెనీ తెలిపింది. పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చిన యూనీ లీవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని, కామారెడ్డి జిల్లాలో తగిన స్థలాన్ని కేటాయిస్తామని స్పష్టం చేశారు. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం మంగళవారం పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. పెట్టుబడుల ఆకర్షణకు ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్లో యూనీ లీవర్ సీఈవో హీన్ షూ మేకర్, చీఫ్ సప్లయ్ చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు జరిపారు.

# జీహెచ్‌ఎంసీ మేయర్‌కు పదవీ గండం

**హైదరాబాద్, జనవరి 21 (అక్షరం న్యూస్)**

బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకొంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఆ పార్టీ నిర్ణయించింది. అందుకోసం మంగళవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ నివాసంలో దాదాపు రెండు గంటల పాటు సమావేశమై.. ఈ అంశంపై చర్చించారు. అందులోభాగంగా జీహెచ్ఎంసీలో తమకున్న కార్పొరేటర్ల సంఖ్య బలంతోపాటు అవిశ్వాసం పెట్టేందుకు సంఖ్య ఎంత అవసరమనే కోణంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు చర్చించారు.

ఎక్స్ అఫిషియో సభ్యులు మినహా మిగతా సభ్యులను ఎలా సమకూర్చుకోవాలనే అంశంపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అలాగే.. జీహెచ్ఎంసీపై పట్టు జారకుండా ఉండేదుకు బీఆర్ఎస్ పార్టీ తీవ్ర కసరత్తు చేస్తోంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

2020, డిసెంబర్‌లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం.. భారీగా డివిజన్లను కైవసం చేసుకొంది. దీంతో బంజారా హిల్స్ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా జీ విజయలక్ష్మీ ఎన్నికయ్యారు.

ఆమె బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కేకే కుమార్తె కూడా కావడంతో.. గద్వాల్ విజయలక్ష్మీని మేయర్ పదవి వరించింది. అయితే 2023 ఏడాది చివరలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా బీఆర్ఎస్‌లోని పలువురు ఎమ్మెల్యేలతోపాటు ఆ పార్టీ అగ్రనేతలు సైతం హస్తం గూటికి చేరారు.

అలా బీఆర్ఎస్ పార్టీకి కేకేతోపాటు ఆయన కుమార్తె, మేయర్ జీ విజయలక్ష్మీ రాజీనామా చేసి... హస్తం పార్టీకి స్నేహ హస్తం అందించారు. ఈ నేపథ్యంలో మేయర్ జీ విజయలక్ష్మీపై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్ కసరత్తు చేపట్టింది. అదీకాక ఈ ఏడాది చివరకు జీహెచ్ఎంసీ కౌన్సిల్ పదవి కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో మళ్లీ జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. దీంతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లి తన సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వం సంకల్పించింది.

మరోవైపు గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు డివిజన్లను మాత్రమే గెలుచుకొంది. కానీ రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వారి సంఖ్య19కి చేరింది. మరోవైపు ఈ ఏడాది చివరల్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మంగా అడుగులు వేస్తున్నారు.

ఇంకోవైపు గతేడాది మే, జూన్ మాసాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సైతం కాంగ్రెస్, బీజేపీలు సరి సమానంగా ఎంపీ స్థానాలను గెలుచుకొన్నాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు సైతం దక్కలేదు. అలాగే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సైతం మేయర్ పీఠం హస్తగతం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళిలతో సిద్ధమవుతోన్నారు.

## వివాదాస్పదంగా ఏకశిలానగర్ భూముల వివాదం

హైదరాబాద్, జనవరి 21: మల్కాజ్‌గిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఏకశిలానగర్ భూములు వివాదాస్పదంగా మారాయి. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌పై (%దీఖీ వీ జ్వశ్రీఖ ఝఱవఅవతీ%) ఏకశిలా నగర్ వెంచర్ నిర్వాహకులు మండిపడ్డారు. "ఏకశిలా నగర్ భూములకు యజమానుల మేము. ఈ వెంచర్‌కు సంబంధించిన డాక్యుమెంట్లన్నీ మా వద్ద ఉన్నాయి.. అన్నీ న్యాయస్థానాల్లో తీర్పు మాకు అనుకూలంగా వచ్చాయి. భూ యజమానులమైన మమ్మల్ని రియల్ ఎస్టేట్ బ్రోకర్లుగా చిత్రీకరిస్తున్నారు. ఎంపీ ఈటల వాస్తవాలు తెలుసుకోకుండా దాడులకు దిగారు" అంటూ మండిపడ్డారు. ఎంపీ స్థాయి వ్యక్తి వీధి రౌడీలా వ్యవహరించి.. తన అనుచరులతో విచక్షణారహితంగా తమపై దాడికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిలో మొత్తం ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయని.. రక్తస్రావం వచ్చేలా ఈటల అనుచరులతో దాడికి దిగారన్నారు. కబ్జాకు పాల్పడుతున్న వారికి ఈటెల రాజేందర్ సహకరిస్తున్నారని ఆరోపించారు. ఈటల రాజేందర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఏకశిలా నగర్ వెంచర్ నిర్వాహకులు తెలిపారు. కాగా.. పేదల భూములను కబ్బా చేశారంటూ ఏకశిలానగర్‌లో రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై ఎంపీ ఈటల రాజేందర్ చేయి చేసుకోవడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. మంగళవారం మల్కాజ్‌గిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఏకశిలానగర్‌లో ఎంపీ ఈటల ఈరోజు పర్యటించారు.

### కంటైనర్ లారీపై అనుమానం.. వెనుక చూడగా షాకింగ్ సీన్..

ఈ సందర్భంగా అక్కడి బాధితుల ఫిర్యాదు మేరకు రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై ఎంపీ చేయి చేసుకున్నారు. పేదల భూములను కబ్జా చేస్తున్నారంటూ మండిపడ్డారు. పేదలపై దౌర్జన్యం చేస్తే సహించేది లేదని అన్నారు. నారపల్లి, కొర్రముల గ్రామాలల్లో పేద ప్రజలు కంచెలు, జంగల్ భూములు కొనుక్కొని ఇళ్లు కట్టుకుని ఉంటున్నారు. అయితే 149 ఎకరాల్లో ఇళ్లులు కట్లుకుని చాలా మంది అమ్ముకున్నారు. కానీ అమ్మిన తర్వాత కొత్తగా కొనుగోలు చేసినవారే ల్యాండ్‌ను కూడా లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్లతో వాళ్లు కబ్జాలకు కూడా పాల్పడుతున్నారని ఎంపీకి ఫిర్యాదులు అందాయి. దీంతో ఈటల అక్కడకు వెళ్లి పరిశీలిస్తున్న సమయంలో రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లు అక్కడకు వచ్చారు. వారిని చూసిన వెంటనే ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై ఎంపీ దాడి చేశారు.



## రియల్టర్ అనుచరుడిపై ఎంపీ
# ఈటల దాడి

అతడు గాంధీ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. కాగా, తమపై దాడికి పాల్పడ్డ ఎంపీ ఈటల రాజేందర్, ఆయన అనుచరులపై రియల్ ఎస్టేట్ వ్యాపారి అనుచరుడు గ్యార ఉపేందర్.. పోచారం ఐటీ కారిడార్ పోలీసస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈటలతోపాటు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, కాలనీ వాసులు శివారెడ్డి, జుబేర్ అక్రమ్, మరో 20 మంది కలిసి తమపై విచక్షణా రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఎంపీ ఈటల రాజేందర్‌పై ఫిర్యాదు అందిందని మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి ధ్రువీకరించారు.

ధర్మాన్ని కాపాడేందుకే: ఈటల రాజేందర్

ఏకశిలానగర్ ఘటనపై ఎంపీ ఈటల రాజేందర్ స్పందిస్తూ.. తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఎవరిపైనా చేయి చేసుకోలేదన్నారు. కానీ, ఈ వ్యవస్థను చూసి తట్టుకోలేక.. ప్రజల ఓట్లతో గెలిచిన బిడ్డగా పేదల పక్షాన నిలబడి ధర్మాన్ని కాపాడాటానికే ఈ విధంగా ప్రవర్తించాల్సి వచ్చిందని తెలిపారు. 'ఎంపీ వచ్చి ఏం పీకుతాడు?' అని వారు అన్నట్లు తనకు తెలిసిందని, వారికి ఇచ్చిన 'పనిష్మెంట్'ను తాను తప్పుగా భావించడం లేదని అన్నారు. అన్యాయానికి అండగా ఉన్న పోలీసులు, రెవెన్యూ అధికారులు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. ఏకశిలానగర్‌లో దౌర్జన్యాలపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. సమస్యను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, నవీన్ మిత్తల్‌కు, కలెక్టర్‌కు, సీపీకి లేఖ రాస్తానన్నారు. వారు స్పందించి ప్రజల ఆస్తులను కాపాడాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు గుండెపోటు

బీఆర్ఎస్ కార్యకర్తలు, ఆయన అభిమానులు షాక్‌కు గురైయ్యారు. ఆయన వయస్సు 70 ఏళ్లు.పద్మారావు గౌడ్ గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు బలమైన నేత. ఆయన మున్సిపల్ కౌన్సిలర్ (హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ) స్థాయి నుంచి అంచలంచలుగా రాజకీయాల్లో ఎదిగారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరారు. 2004లో తొలిసారి సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలిచారు. 2009 ఎన్నికల్లో సనత్ నగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. 2014 జూన్ 2 నుంచి సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యంవహిస్తున్నారు. 2019 ఫిబ్రవరి 24 నుంచి తెలంగాణ రెండో అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. 2014 నుంచి 2018 వరకు ఎక్సైజ్, స్పోర్ట్స్ శాఖ మంత్రిగా ఉన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు,
# ఇందిరమ్మ ఇళ్లు

ఈ సందర్భంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు దాదాపు రూ.40 వేల కోట్లు ఖర్చవుతాయని తెలిపారు. రాష్ట్రంలో పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నందున వీటి కోసం అత్యధికంగా దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని చెప్పారు.

## నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్వహణ
# ఏపీకి ఇవ్వం

తెలంగాణ నీటి పారుదల శాఖ సెక్రటరీ రాహుల్ బొజ్జా విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ రోజు జరిగిన కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సమావేశంలో 3, 4 ప్రధాన అంశాలను ప్రస్తావించినట్లు ఆయన వివరించారు.
అందులోభాగంగా కృష్ణా నదీ జలాల వాటాతోపాటు ఆంధ్రప్రదేశ్‌కు నీటి మళ్లింపుపై చర్చించామన్నారు. 66:34 వాటాలను అప్పట్లో ఒక్క సంవత్సరం కోసమే ఒప్పుకున్నారని గుర్తు చేశారు. అయితే 79:21 నిష్పత్తిలో నీటి కేటాయింపులు చేయాలని స్పష్టం చేశారు. 79 శాతం వాటా తెలంగాణ హక్కు అని బల్లగుద్దీ మరి చెప్పారు. అప్పటి వరకు నదీ జలాల వాటాలను 50:50 ఇవ్వాలని కేఆర్‌బీఎమ్‌ను కోరామన్నారు.

ఇక తెలంగాణ నదీ జలాల వాటా పెంచేందుకు చైర్మన్ కూడా ఒప్పుకున్నారని పేర్కొన్నారు. అయితే బేసిన్ బయటకు ఎంత మేర మళ్లిస్తున్నారో కూడా తెలియాల్సి ఉందన్నారు. 11 ప్రాంతాల్లో టెలి మెట్రిక్ మీటర్లు ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో వివరించామన్నారు. నదీ జలాల వాటాలకు సంబంధించి తమ ప్రతిపాదనలపై చైర్మన్‌తోపాటు ముగ్గురు సభ్యుల కమిటీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అయితే గత ఎన్నికల సమయంలో జరిగిన పరిణామాల నేపథ్యంలో నాగార్జున సాగర్ డ్యాం సీఆర్పీఎఫ్ ఆధీనంలోకి వెళ్లిందని గుర్తు చేశారు.
ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గతంలో ఉన్న నీటి వాటా కేటాయింపు చేయాలని ఈ సమావేశంలో కోరినట్లు చెప్పారు. ఇక తెలంగాణ అధికారులు 50:50 కేటాయింపు జరగాలని కోరారని చెప్పారు. శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించి స్పాంజ్ పూల్ సంబంధించి ఏపీ ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని పేర్కొన్నారు. సాగర్ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతలు తెలంగాణ ప్రభుత్వం చూసుకొంటుందని కోరారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. అలాగే %ఖ=వీదీ% కార్యాలయం ఎక్కడ అనేది ప్రభుత్వం పరిశీలన చేస్తుందని ఈఎన్సీ వెంకటేశ్వరరావు వెల్లడించారు.

## మాగంటిని అడ్డుకున్న కాంగ్రెస్ కార్పొరేటర్లు.. ఉద్రిక్తత

హైదరాబాద్, జనవరి 21: నగరంలోని జూబ్లీహిల్స్‌లో మరోసారి ప్రోటోకాల్ వార్ నెలకొంది. రెహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. పోలీసులకు కాంగ్రెస్ నేతలకు మధ్య వాగ్వాదం తోపులాటకు దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల ఫోటోలతో ఫ్లెక్సీలు లేకుండా ఎమ్మెల్యే మాగంటి తీసివేస్తున్నారంటూ కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
జూబ్లీహిల్స్‌లో ప్రోటోకాల్ రగడ చోటు చేసుకుంది. కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని.. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి, సిటీ ఇన్‌చార్జ్ మినిస్టర్ ఫోటోలను లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. రెహమత్‌నగర్‌లో ఆందోళనకు దిగిన స్థానిక కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎక్కడా కూడా ప్రోటోకాల్ పాటించడం లేదని, ఇంకా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లుగానే వ్యవహరిస్తున్నారని స్థానిక కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గోపీనాథ్ ఇక్కడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. గత మూడు నెలలుగా షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్‌లు వచ్చినప్పటికీ సంతకాలు చేయడం లేదని విమర్శించారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కావాలనే చెక్‌లపై సంతకాలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు తప్పకుండా ఉండాలన్నారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ఫోటోలు లేకుండా ప్రైవేటు కార్యక్రమంలా నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై స్థానిక కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ ఇంగితజ్ఞానం లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. అన్ని డివిజన్లలో ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు. ఎమ్మార్వో ఆఫీసులో 500లకు పైగా చెక్‌లు ఉన్నాయని.. వాటిని పంపిణీ చేయకుండా.. కావాలనే కాలయాపన చేస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మండిపడ్డారు.



# ప్రజా పాలన, గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న....ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21 (అక్షరంన్యూస్)**
దేశ చరిత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం ఏర్పడి ఏడాది తిరగకముందే అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని, రాబోయే రోజులలో ఇంకా పేదలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించమన్నదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు

కామేపల్లి మండలం పండితాపురం రిక్కి తండా బండిపాడు గ్రామాల్లో ఎంపీడీవో రవీందర్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి పేదలకు రేషన్ కార్డులు జాబితాను ప్రకటించారు. ఇంకా జాబితాలో లేని రేషన్ కార్డు లబ్ధిదారులు మరియు దరఖాస్తు చేయనివారు కూడా తిరిగి గ్రామ సభలలో, ఎం డి వో ఆఫీసులో దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.

మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గతంలో కీర్తిశేషులు

రా%శీ% రెడ్డి వెంకట్ రెడ్డి గారి హయాంలో కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఈ గ్రామంలో పేద ధనిక కులాలకతీతంగా దాదాపు 500 ఇళ్లకు పైగా మంజూరు చేశారని, గ్రామంలో 80% పైగా రేషన్ కార్డులు ఇచ్చారని తెలిపారు. పండితాపురం గ్రామంలో గత 50 సంవత్సరాలు క్రితం ఇండ్లు మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఆ తర్వాత మళ్లీ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇండ్లు మంజూరు అయ్యాయని, తిరిగి ఈనాడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇండ్లు రేషన్ కార్డులు మంజూరు అవుతున్నాయని, పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమం కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఆలోచిస్తుందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు లాంటి ఆరు గ్యారెంటీ పథకాల అమలతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని, ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే తప్ప మిగతా పార్టీల వారు పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. గత ప్రభుత్వం లక్షల కోట్ల అప్పు చేసి పేద ప్రజల నెత్తిన భారం వేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని హర్షం ప్రకటించారు. గ్రామ సభకు ముందు మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించి, ర్యాలీతో ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, షేక్ ఫతేఅహమ్మద్, మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం హనుమంతరావు, తోటకూరి శివయ్య దమ్మాలపాటి సత్యనారాయణ, భానోత్ నరసింహ నాయక్, బొడ్డు లక్ష్మీనారాయణ, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, మత్స్యశాఖ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం పుల్లయ్య, చల్ల మల్లయ్య మేకపోతుల మహేష్, బండి లక్ష్మీనర్సు బొమ్మ గాని పిచ్చయ్య కారెంగుల నాగరాజు, మొగిలి శ్రీను బత్తుల అనూష, బండి ఎల్లయ్య బాధావత్ నాగరాజు, సీఐ తిరుపతి రెడ్డి, ఎస్సై సాయికుమార్, స్పెషల్ ఆఫీసర్ వి మధు, తహసిల్దార్ సుధాకర్ సిడిపిఓ దయామణి,

ఏపిఎం శ్యామ్ ఏపీవో శ్రీరాణి, పంచాయతీ కార్యదర్శి శంకర్, ఐసిడిఎస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 21 అక్షరం న్యూస్:**
76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సంబంధిత అధికారులతో మంగళవారం జీ.ఎం కార్యాలయము నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.జనవరి 26న నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఘనంగా నిర్వహించనునట్లు వారు తెలిపారు. మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము అనంతరం పాఠశాల విధార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తెలిపారు. వేడుకలకు వచ్చే వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. అలాగే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతమయ్యేలా చూడాలని వారు కోరారు.

కార్యక్రమంలో ఎస్వోటుజియం జి.రఘు పతి, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, సి.హెచ్.వెంకట రమణ, ఐఈ డీజీయం కె.చంద్రశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు పి.రాజారెడ్డి, డి.జనార్ధన రెడ్డి, బి.వి. సత్య నారాయణ, ఐలయ్య, కళ్యాణ్, రాజేంద్రప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట..





## రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

**భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ, జనవరి 21 (అక్షరంన్యూస్)**
రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ల , రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపికకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు ఏర్పాటు చేసింది. అందులో భాగంగా మొదటిరోజు మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం రైతు వేదిక వద్ద గ్రామ సభ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ రైతు శ్రేయస్సుకే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వున్నదని, రెండు లక్షల ఒకే దఫా రుణమాఫీ, రైతులు పండించే సన్న బియ్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్, ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా, భూమిలేని పేద రైతులకు 12 వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను చేపట్టిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయలు, రేషన్ కార్డులు మంజూరు, ఉచిత విద్యుత్ వంటి పథకాలను చేపట్టిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ తిరుపతిరావు, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎంపీ ఓ నారాయణ, ఏపీఎం రాంబాబు, కార్యదర్శి సాయిరాం, మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, నందానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, నాయకులు కోండం పుల్లయ్య, బానోత్ బాలాజీ నాయక్, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, దారా చిరంజీవి, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల కోసమే గ్రామ సభల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు....

**- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్...**

భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, జనవరి 21 (అక్షరం న్యూస్): పంచాయతీ ఎన్నికల కోసమే గ్రామ సభలతో ప్రజాపాలన ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పినపాక గ్రామంలో నిర్వహించిన గ్రామ సభను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులతో మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన పినపాకలో విలేకరులతో మాట్లాడుతూ.... ప్రజా పాలన పేరుతో గద్దెనెక్కిన ప్రజా ప్రభుత్వం అబద్దాలతో పాలన కొనసాగిస్తుందని దుయ్యపట్టారు. గ్రామసభలలో పారదర్శకత లోపించిందన్నారు. అమాయక ప్రజల భావోద్వేగంతో రేవంత్ ప్రభుత్వం ఆటలాడుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సభలలో అధికారులు చదివిన పేర్లు లబ్ధిదారులవా? కేవలం అర్హత ఉన్న వారివా? అనే అంశంపై స్పష్టత లేదన్నారు. దీనిపై పాలకులు స్పష్టత ఇవ్వాలన్నారు . ప్రభుత్వం అధికారుల తీరుతో తమకు పథకాలు దక్కుతావా అనే ఆందోళనలో ప్రజలు ఉన్నారని అన్నారు .అధికారులు ప్రకటించిన జాబితాలో ఏ ఒక్క కుటుంబానికి అన్యాయం జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే ప్రజా ప్రభుత్వం పై వ్యతిరేకత పెరగడంతో దాని నుండి బయటపడడానికి పూటకొక డ్రామా ఆడుతూ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. రానున్న రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు బొంద పెట్టడం ఖాయమన్నారు.ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.



# గొల్లగూడెంలో గ్రామసభను అడ్డుకున్న గ్రామస్తులు..

## అర్హులకు మొండిచేయి గందరగోళంగా లబ్ధిదారుల పేర్లు..





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ, 21 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామపంచాయతీలో మంగళవారం నిర్వహించిన గ్రామసభను గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రభుత్వం నాలుగు పథకాల అమల్లో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేశారు. వాటిలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కాకుండా అనర్హుల లిస్టు బయటకు రావడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు ఆత్మీయ భరోసాలు భాగంగా భూములు ఉన్నవారికి సైతం పేర్లు వచ్చాయని, అన్ని అర్హతలు ఉన్న లబ్ధిదారుల జాబితా రాలేదని గ్రామస్తులు వాపోయారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో కూడా గతంలో ఇల్లు, భూములు, ఆర్థికంగా ఉన్నావారి పేర్లే వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వర్గానికి సంబంధించిన లబ్ధిదారుల లిస్టు వచ్చిందని, వాటిని పరిశీలించి అధికారులు అర్హులైన జాబితాను తయారు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గుండె పోటు తో ఆర్ఎంపీ డాక్టర్ మృతి



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి 21 (అక్షరం న్యూస్) గంగారం మండలం లోనిఏజెన్సీ ప్రాంతమైన కామారం యందు ఆర్ఎంపి డాక్టర్ మద్దెబోయినరవీందర్ వయస్సు 50. గుండె పోటు తో మంగళవారం గ్రామంలో మృతి చెందారు సేవలందిస్తూ ఎంతోమంది పేదలకు తన వంతు సాయంగా వైద్య సేవలు అందించి అక్కడి ప్రజలకు ఆపద్బాంధవుడు తన సహాయ శక్తుల వైద్య సేవలు అందించి ఎందరో ప్రాణాలను కాపాడిన రవీందర్ గారికి వారి ఆత్మ శాంతి చేకూరాలని మనసారా ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను

# తల్లాడలో కల్లాల్లో ఉన్న మిర్చిని ఎత్తుకెళ్లిన దొంగలు..

## రైతులు పంటలను కాపాడుకోవాలి.. తల్లాడ రైతు దగ్గుల శ్రీనివాసరెడ్డి..





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ, 21 (అక్షరంన్యూస్)**
కల్లాల్లో ఉంచిన మిర్చిని దొంగలు ఎత్తుకెళ్లిన ఘటన సోమవారం తల్లాడలో చోటుచేసుకుంది.

తల్లాడకు చెందిన రైతు, తల్లాడ మేజర్ పంచాయతీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి తల్లాడలోని కేతినేని థియేటర్ నుండి అన్నారుగూడెం వెళ్లే రహదారిలో రెండు ఎకరాల న్నర మిర్చిని సాగు చేశారు. ఈ నేపథ్యంలో పంటచేతికి రావడంతో ఆదివారం కూలీలతో మిర్చిని కోసి చేను పక్కన కల్లాల్లో ఆరబోశారు. దీంతో ఆ రహదారులో వెళ్లే దొంగలు రాత్రి వేళల్లో సుమారు ఐదు బస్తాల మిర్చిని ఎత్తుకెళ్లారు. కూలీలతో మిర్చి కోసి ఆరబోసి రాత్రి సమయంలో ఇంటికి వెళ్లిన సదరు రైతు శ్రీనివాస రెడ్డి తెల్లవారుజామున వచ్చి చూసేసరికి ఐదు బస్తాలు మాయమయ్యాయి. సుమారు రెండు క్వింటాల మిర్చిని చోరీ చేశారు. కేతినేని థియేటర్ రోడ్ లో వాహనాల రాకపోకలు తక్కువగా ఉండటంతో ఇదే అదునుగా భావించిన దొంగలు రాత్రివేళ వచ్చి మిర్చిని చోరీ చేశారు. గమనించిన రైతు ఈ విషయం తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

**రైతులు అప్రమత్తంగా ఉండాలి.. శ్రీనివాస రెడ్డి**

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దొంగలు చోరీ చేస్తున్నారని, రైతులు అప్రమత్తంగా ఉండాలని శ్రీనివాసరెడ్డి తెలిపారు. అవసరమైతే రాత్రి వేళల్లో కల్లాల వద్ద నిద్రించాలని పేర్కొన్నారు. పోలీసులు కూడా ఈ ప్రాంతంలో రహదారులు వెంట ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు.

**నిఘా పెంచుతాం.. తల్లాడ ఎస్సై కొండలరావు**

మిర్చి చోరీకి గురైన విషయం తమ దృష్టికి వచ్చిందని, మండలంలో నిఘాను, పెట్రోలింగ్ పెంచుతామని పేర్కొన్నారు. ఆ పరిధిలో సీసీ కెమెరాలు ఉంటే పరిశీలిస్తామన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తమకు సమాచారం అందించాలన్నారు.



# అన్నీ వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..







## రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

**భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ, జనవరి 21 (అక్షరంన్యూస్)**

తెలంగాణా రాష్ట్రంలోని అన్నీ వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా సాగిస్తున్నదని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్,డిసెంబర్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణాప్రభుత్వం ఈ నెల 26 తేదీ నుండి అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపికలి కోసం వార్డు సభలు చేపట్టడం జరిగింది. మొదటిరోజు మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 1 వార్డు గడియకట్ట, 2 వార్డు పాత పాల్వంచ, 3 వార్డు నవభారత్, 4 వార్డు సీతారాంపట్నం, 5 వార్డు సబ్ స్టేషన్ ఏరియా, 6 వార్డు వడ్డుగూడెం ప్రాంతాల్లో జరిగిన వార్డు సభల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా ఆరు గ్యారంటీలను ప్రకటించిందని, వాటిలో ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విధ్యుత్ వంటి పథకాలను నిర్విఘ్నంగా అమలు చేస్తున్నదన్నారు. ఇటీవల రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆదరించాలని కొత్వాల కోరారు. కొత్వాలను సన్మానించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు..వార్డు సభల సందర్భంగా ఆయా ప్రాంతాల మహిళలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొత్వాల ను సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమీషనర్ కె.సుజాత, మేనేజర్ ఎల్ వి సత్యనారాయణ,డి.ఈ స్వరూపారాణి, ఏఈ రాము, టిపిఓ నవీన్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ ఎస్ విఆర్ కె%ా% ఆచార్యులు, కందుకూరి రాము, దారా చిరంజీవి, చింతా నాగరాజు, వాసుమల్ల సుందర్ రావు, డిష్ నాగేశ్వరరావు, అజిత్, వజ్జల రాము, మాలోత్ కోటి నాయక్, బి. బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంపీ వంశీ హామీ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం ఎన్టిపిసి ప్రాజెక్టులో కాంట్రాక్ట్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే యాజమాన్యంతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక వీఐపీ గెస్ట్ హౌస్ లో ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా తో కలిసి ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు వినతి పత్రం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇప్పటికే తమ దృష్టికి వచ్చాయని వాటిని యాజమాన్యంతో పాటు పార్లమెంటు సమావేశాల్లో కూడా చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్మిక నాయకులకు హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా ఐఎఫ్టియు నాయకులు చిలుక శంకర్, బి ఆర్ ఎస్ నాయకుడు ఇజ్జగిరి భూమయ్య, సిఐటియు నాయకులు నామ్ సాని శంకర్ , త్రిదండపాని శ్రీనివాస్ తొ పాటు పలువురు కార్మిక నాయకులు వినతిపత్రం అందజేశారు , ఎన్టీపీసీలో కాంట్రాక్ట్ కార్మికులుగా కొనసాగుతున్న వారిని 60 సంవత్సరాల వయోపరిమితి పేరుతో అనేకమంది కార్మికులను యాజమాన్యం తొలగిస్తుందని అన్నారు, ఫిట్నెస్ ఉన్న కార్మికులను వయోపరిమితితో సంబంధం లేకుండా డ్యూటీలో కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు, కార్మికుల గేటు పాసులను గతంలో సంవత్సరం కు ఒకసారి రెన్యువల్ ఉండగా ఈసారి నెల పోలీస్ వెరిఫికేషన్ తో కొత్తపాసులు పొందాలని ఆదేశించడంతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు ,అదేవిధంగా 2018 లో జేపీసీ తో కుదిరిన ఒప్పందం ప్రకారంగా సీనియర్ కార్మికులకు, ఐటిఐ ఉన్న కార్మికులకు పదోన్నతులను కల్పించాలని కోరారు, టౌన్షిప్ తో పాటు లొకేషన్ కార్మికులకు అలవెన్సు చెల్లించడం లేదని అన్నారు, నూతనంగా నిర్మించిన తెలంగాణ ప్రాజెక్టులో కాంట్రాక్ట్ కార్మికుల పిల్లలకే ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని ఒప్పందం కుదిరిన యాజమాన్యం పాటించడం లేదని అన్నారు, ఈ కార్యక్రమంలో సత్యనారాయణ శ్రీనివాస్ తో పాటు పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు .

## 25న (టిడి సిఏ) ఆధ్వర్యంలో అండర్ 17 క్రికెట్ సెలక్షన్స్...



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ,21 (అక్షరంన్యూస్)**

ఈ నెల 25 న ఖమ్మం లో ని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో అండర్ 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రికెట్ సెలక్షన్ జరుగునున్నట్లు%ణజూ %జిల్లా స్టేట్ కోర్డినేటర్ మతిన్ తెలిపారు. మల్లారం లోని మైత్రి డెవలపర్స్ లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ఉత్తేజ పరచడానికి గ్రామంలో ని మాణిక్యాలనే వెలికి తీయాలని ఆలోచనతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు అయన అన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు డేటాఫ్ బర్త్ లేదా ఆధార్ కార్డుతో సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మం నందు ఉదయం 9 గంటలకు హాజరు కాగలరని సూచించారు . టీడీసీఏ తరపున టి20 ఇన్విటేషన్ బ్రోచర్ని అయన ఆవిష్కరిచారు. ఈ కార్యక్రమం లో బి ప్రసాద్ , యు శ్రీనివాస్ రావు, మురళి ,

ఽ నాగేశ్వరరావు, ఈ తిరుపతిరావు, ఏ రామకృష్ణ, ఏం ప్రవీణ్, శ్రీహరి లు పాల్గొన్నారు.. అనంతరం మైత్రి డెవలపర్స్ ఎండి శెట్టి శ్రీనివాస్ సీఈవో భాస్కర్ రావు మేనేజర్ శ్రీనివాస్, టీడీసీఏ స్టేట్ కోఆర్డినేటర్ మతిన్ గని శాలువాతో సన్మానించారు.

## వాహన డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలి

### జిల్లా ట్రాన్స్పోర్టు అధికారి రంగారావు

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం గోదావరిఖనిలోని టాటా ఏస్, టాటా మ్యాజిక్ డ్రైవర్లు, స్కూల్ బస్సు డ్రైవర్లకు ట్రాన్స్పోర్టు అధికారులు అవగాహన కల్పించారు. జిల్లా ట్రాన్స్పోర్టు అధికారి రంగారావు మాట్లాడుతూ ప్రయాణికులను తరిలించే టాటా మ్యాజిక్ డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని వాహనాలను అతివేగంగా నడపవద్దని, ట్రాఫిక్ సిగ్నల్లను తప్పక పాటించాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలని అన్నారు. ప్రమాదాల బారిన పడకుండా కాపాడడంలో డ్రైవర్లే కీలకమని వారు బాధ్యతగా ఉంటే ప్రమాదాలను నివారించవచ్చని ఆర్టీవో అన్నారు. కార్యక్రమంలో భాగంగా రామగుండం మునిసిపల్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు టాటా మ్యాజిక్ వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. పెద్దపల్లి కళాకారుల సాంస్కృతిక బృందం దయానర్సింగ్ ఆధ్వర్యంలో పాటలు పాడించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ సంతోష్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు, ట్రాఫిక్ ఎస్సై హరిశేఖర్, ముగ్గురు ఏఎంవీఎంఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## చిత్తారు సింహాద్రి యాదవ్‌ని పరామర్శించిన.. వైరా బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 21 (అక్షరంన్యూస్)**

చిత్తారు సింహాద్రి యాదవ్ తండ్రిహుస్సేన్ ఇటీవల అకాల మరణం చెందారు.మంగళవారం ఖమ్మం లోని నివాసంలో సింహాద్రి యాదవను పరామర్శించారు.అనంతరం చిత్తారు హుస్సేన్ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో వైరా మండల, టౌన్ బి ఆర్ ఎస్ నాయకులు గుజ్జర్లపూడి దేవరాజ్ ,మోట పోతుల సురేష్ ,అప్పం సురేష్ ,తోటకూరి వీరబాబు యాదవ్, తదితరులు ఉన్నారు.

## గ్రామ సభలను విజయవంతం చేయాలి

### ఉమ్మడి వరంగల్ జిల్లాప్రత్యేకాధికారి వినయ్ కృష్ణారెడ్డి




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 21:**

అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారి వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని గోవర్ధనగిరిలో మంగళవారం జరిగిన ప్రజా పాలన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి వారికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజలు ఎలాంటి అందోళనకుగు రికావాల్సిన అవసరం లేదని. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, డిపీవో స్వరూప రాణి, క్లస్టర్ ఆఫీసర్ రఘునందన్ రెడ్డి, ఎంపీడీవో జి.శ్రీనివాసులు, తహసీల్దార్ మోహ్సిన్ ముజబ,ఆర్ ఐ సతీష్ చందర్, స్పెషల్ ఆఫీసర్ అసిఫా, పంచాయతీ కార్యదర్శి త్రివేణి, మాజీ సర్పంచ్ శంకరి అనిత. సదానందం, తదితరులు పాల్గొన్నారు

## ఎన్టిపిసి సెయింట్ క్లియర్ హైస్కూల్లో విద్యార్థినులకు షీ టీం పై అవగాహన




**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం సి.పి ఆదేశాల మేరకు, ఎన్ టి పి స టౌన్షిప్ లోని సెయింట్ హై స్కూల్ లో మంగళవారం విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఏఎస్ ఐ మల్లన్న మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యులు స్నేహలత, సురేష్, మరియు ప్రిన్సిపాల్ ఏ డోమినిక్ మరియు ,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) జనవరి 21:**

ప్రమాదవశాత్తు ఇటీవల తాటి చెట్టుపై నుంచి పడిమృతి చెందిన మండల కేం ద్రానికి చెందిన గీత కార్మికుడు మల్కపురం మహేందర్ కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యం లో(కేఏఎన్ఏ) మంగళవారం రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య, నాతి గణేష్, బొడిగె అంజయ్య, కళ్లెపు శ్రీనివాస్, పుల్ల రవి, లక్ష్మయ్య, కుర్ర రాజు, దుబ్బాక నాగేష్, యాదగిరి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## మండలకాలం శ్రీఅయ్యప్ప స్వామి దీక్షతో శభరియాత్ర ముగించి మాలా విరమణ చేసిన జనగామ తిరుపతి స్వామి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**

మండలకాలం శ్రీఅయ్యప్ప స్వామి దీక్ష తీసుకుని శభరిమలై యాత్ర మంగళవారంతో ముగించి నేడు ఎన్ టి పి సి టౌన్ షిప్ లోని శివాలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ చే అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి అయ్యప్ప దీక్ష విరమణ చేసారు. మాలాధారణ ప్రియనే శరణం అయప్ప అని ఇంటిముందు టెంకాయ కొట్టి తల్లి పాధాలకు మొక్కి భార్యబిడ్డలకు భరోసా చెప్పి బంధుమిత్రులతో ఇష్టభోజనంచేసి ఇరుముడి శిరమున దాల్చి అయప్ప పై భారము వేసి స్వామిశరణము అనుకొని అడవిబాటలో పాదయాత్ర చేసి మెట్టుమెట్టు మొక్కుతు బంగారు మెట్లు ఎక్కి స్వామి వారి దివ్యధర్శనాన్ని కనులారా చూసే భాగ్యము కల్పించి జీవితాన్ని ధన్యుడిని చేసిన అయ్యప్ప తంత్రడీనిమానవాలిని చల్లంగ చూస్తు

పది కాలాలపాటు అయ్యప్ప మాలవేసేటి భాగ్యాన్ని కల్గించు అయ్యప్ప అని వేడుకున్నట్లు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు.

## జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా పెండ్లి దిలీప్ రెడ్డి



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 21:**

మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన పిఎమ్ఆర్ రైస్ మిల్లు యజమాని పెండ్లి దిలీప్ రెడ్డి ని జనగామ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,ఈ సందర్భంగా పెండ్లి దిలీప్ రెడ్డి మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు

## దేవస్థానం భూముల ఆక్రమణలు పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా

**భద్రాచలం జనవరి 21: (అక్షరం న్యూస్)**

ఏపీలోని పురుషోత్తపట్నం లో భద్రాద్రి రామయ్య కు చెందిన భూముల్లో ఆక్రమణల విషయం పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి భద్రాద్రి దేవస్థానం అధికారులు ఫిర్యాదు చేస్తే పోలీసులు స్పందించేలా కృషి చేస్తానని ఏపీ ఎస్ టి కమిషన్ చైర్మన్ జి వి జి శంకర్రావు అన్నారు. భద్రాద్రి రామయ్య ను మంగళవారం దర్శించుకునేందుకు వచ్చిన శంకర్రావుకు దేవస్థానం అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సమయంలో ఆయన ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించగా వేద పండితులు ఆశీర్వచనం పలికారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు తరచూ పురుషోత్తపట్నం లోని రామయ్య భూములు ఆక్రమణలకు గురవుతున్న క్రమంలో పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని విషయాన్ని ప్రస్తావించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన చైర్మన్ ఈ విషయమై పోలీసులు సత్వరమే స్పందించేలా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా నని దేవస్థానం అధికారులకు హామీ ఇచ్చారు.



# జెమ్-2024 ఐదు రోజుల శీతాకాలపు వర్క్‌షాప్ ఎన్టిపిసి లో ప్రారంభం




**జ్యోతి నగర్ జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ రామగుండం లో 5 రోజుల బాలికల సాధికారత మిషన్ -2024 శీతాకాలపు వర్క్‌షాప్‌ను మంగళవారం ఎన్టిపిసి జనరల్ మేనేజర్ అలోక్ కుమార్ త్రిపాటి మిలీనియం హాల్లో ప్రారంభించారు. దీప్తి మహిళా సమితి సభ్యులు అధికారులు అధ్యాపకుల సమక్షంలో ఈ శిబిరాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరంఏ కె త్రిపాఠి బాలికలను ఈ రిఫ్రెషర్ కోర్సులో చురుకుగా పాల్గొనేలా ఉపన్యసించారు. జెం అనేది ఎన్ టి పిసి యొక్క సాంఘిక బాధ్యత కార్యక్రమాల యొక్క ప్రధాన కార్యక్రమం అని, ఇది సమాజంపై గొప్ప ప్రభావాన్ని చూపుతోందని అన్నారు. దీప్తి మహిళా సమితి ఉపాధ్యక్షురాలు శ్రీమతి జ్యోతసనా త్రిపాఠి, ఇన్‌ఛార్జ్ బాల్ భవన్ శ్రీమతి రూప సింఘా రాయ్, సీనియర్ సభ్యురాలు శ్రీమతి మల్లిక, ఇతర సభ్యులు, జెమ్ బాలికల తల్లిదండ్రులు, హెచ్ ఆర్ అధికారులు కూడా పాల్గొన్నారు. అన్ని విద్యార్థులకు అదనపు అధ్యయన కిట్‌ను కూడా పంపిణీ చేశారు. శీతాకాలపు వర్క్‌షాప్ కోసం 50 మందికి పైగా బాలికలు నమోదు చేసుకున్నారు.



## 42వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డుల ఎంపిక కార్యక్రమం వార్డు సభ




**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు మరియు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం మరియు అర్హులై ఉండి కూడా లబ్ధి పొందని వారికి మరొక అవకాశం ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు మరియు తెల్ల రేషన్ కార్డుల దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రజలకు కల్పించడం జరిగింది ఈ సందర్భంగా మన 42 వ డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మరియు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు ఈరోజు 42 డివిజన్ రాజస్థాన్ భవన్ లో వార్డు సభ కార్యక్రమం నిర్వహించారు 42వ డివిజన్ లో 491 ఇందిరమ్మ ఇల్లు లభిదారులు అదేవిధంగా నూతన రేషన్ కార్డులు 32 నూతన రేషన్ కార్డులు 180 లభేదారులు ఈ వార్డు సభ యందు గుర్తించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ చంటి మొగిలి, వార్డు ఆఫీసర్ అరుణ్ కుమార్, ఆర్ పి లో పద్మ, శ్రీకళ, అధ్యక్షురాలు చిప్ప రాజేశ్వరి, వాసవి, మానస, దశరథం, మీనాక్షి, స్రవంతి, రామచందర్, మరియు అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లీడర్ తన కేడర్ కన్నా ముందు చూపు కలవాడ ఉండాలి నాయకత్వ విలువలపై విద్యార్థులకు శిక్షణ





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

లీడర్ తన కేడర్ కన్నా ముందుచూపు గలవాడై మార్గ నిర్దేశనం చేయగలగాలని ఇంపాక్ట్ ట్రైనర్స్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మేజిక్ రాజా, డాక్టర్ దేవి లక్ష్మీ నర్సయ్య అన్నారు. మంగళవారం స్థానిక మార్కండేయ కాలనీలోని రెయిన్ బో పాఠశాలలో డిసిప్లిన్ కమాండ్ ఫోర్స్ (డిసిఎఫ్) విద్యార్థులకు 'నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం ఎలా?' అనే అంశంపై శిక్షణనిచ్చారు. విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు నాయకుడు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని, తాను ముందు నడిచి తన అనుచరులను వెంట నడిపించాలన్నారు. సానుకూల దృక్పథాన్ని కలిగి ఉండి అనుచరులలో స్ఫూర్తినింపాలన్నారు. ప్రతి పనికి ప్లాన్ బి ప్రణాళికను కూడా సిద్ధం చేసి పెట్టుకోవాలని, లేటరల్ థింకింగ్ కలిగి ఉండాలని, తన అనుచరుల అభిప్రాయాలను, అడ్డంకులను తెలుసుకుంటూ ఉండాలని, ఏ పనిని ఎవరికి అప్పగించాలో తెలిసి ఉండాలని సోదాహరణంగా వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిఎస్ అమరేందర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకట ఆదిత్య, వేణుగోపాల్, సర్వేశ్, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా ఆవరణలో నూతన బోర్వెల్ ఏర్పాటు.. మాజీ జెడ్పిటిసి వంగళ



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 21 అక్షరం న్యూస్:**

మండల కేంద్రంలో గల ఈద్గా ఆవరణలో నూతన బోర్వెల్ వేయించిన కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి గతంలో జెడ్పిటిసి నిధుల నుండి బోర్వెల్ సాంక్షన్ చేయించగా మంగళవారం ఈద్గా వద్ద నూతన బోర్వెల్ వేయించారు ఈ కార్యక్రమంలో ఎండి గోరెమియా, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం, రెహమాన్, రహీం, పకీర్, రాజ్ మహమ్మద్ ,నజీర్, తాజోద్దీన్ ,ఖదీర్ ,రాజు తదితరులు పాల్గొన్నారు కాగ నూతన బోర్వెల్ వేయించడం పట్ల మాజీజడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## అత్యంత వేగంగా 350 బిలియన్ యూనిట్ల మార్కును దాటిన ఎన్టీపీసీ లిమిటెడ్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఈ వార్షిక సంవత్సరంలో 300 బిలియన్ యూనిట్ల మార్కును 11 రోజుల ముందుగానే సాధించిన ఎన్టీపీసీ అదే జోరున కొనసాగిస్తోంది. ఇదే క్రమంలో 350 బిలియన్ యూనిట్ల మార్కును దాటి 400 బిలియన్ యూనిట్ల మార్కును టచ్ చేయడానికి ముందు పోతుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో సోమవారం ఎన్టిపిసి లిమిటెడ్ ల అత్యంత వేగంగా 350 బిలియన్ యూనిట్ల ఉత్పత్తిని సాధించింది. ఈ మైలురాయిని కేవలం 295 రోజుల్లోనే సాధించింది. ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 11 రోజుల ముందుగానే చేరుకున్నట్టయింది. 2023-24లో, కంపెనీ 31 జనవరి 2024 నాటికి 350 బిలియన్ యూనిట్లు ఉత్పత్తిని దాటింది. ఎన్టీపీసీ 76.5 గిగావాట్ల స్థాపిత సామర్థ్యాన్ని కలిగి ఉండగా, 9.6 గి.గా పునరుత్పాదక సామర్థ్యంతో సహా 29.5 గి.గా సామర్థ్యం నిర్మాణంలో ఉంది. 2032 నాటికి 60 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడానికి కంపెనీ కట్టుబడి ఉంది. విద్యుత్ ఉత్పత్తితో పాటు, %చీూజ% ఇ-మొబిలిటీ, బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ హైడ్రో స్టోరేజ్, వేస్ట్-టు-ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ సొల్యూషన్స్ మొదలైన అనేక కొత్త వ్యాపార రంగాలలోకి ప్రవేశించింది మరియు కేంద్రపాలిత ప్రాంతాల విద్యుత్ పంపిణీకి బిడ్డింగ్‌లో పాల్గొంది. కాగా 400 బిలియన్ యూనిట్ల మార్కును గత ఏడాది మార్చి 13న చేరుకున్న ఎన్టిపిసి ఈసారి ఫిబ్రవరిలోనే సాధించే అవకాశం ఉంది.

## వాల్మీకి మహర్షి దేవాలయం కు 50,000 రూ" చందా

**అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి21/ అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోఅయిజ మండలం జడిదొడ్డి గ్రామం లో వాల్మీకి మహర్షి దేవాలయం నిర్మాణం కొరకు వాల్మీకి మహర్షి కమిటీ వారు మంగళవారం నా సంకాపురం రాముడు అడగగా తన 50,000 రూపాయలు చందా సహాయార్థం చేసిన అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు. వాల్మీకి సంఘం వారి వారికి కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత ముష్కే నారాయణకు. ఆత్మీయ సత్కారం ..



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని స్థానిక మార్కండేయ కాలనీ శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత మూషికే నారాయణకు జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ ఆత్మీయ సత్కారమును మాల సంఘాల జేఏసీ చైర్మన్ మద్దెల శీను జై తెలంగాణ మాల మహానాడు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కండే కృష్ణ తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్యవేదిక పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఎరకల నాగరాజు.. మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య.. జేఏసీ కో చైర్మన్ కడమండ్ల శ్రీహరి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తూ... జాతి కోసం సేవలు చేస్తున్న ముష్కే నారాయణను పలువురు అభినందించారు.... అవార్డు గ్రహీత ముష్కే నారాయణ మాట్లాడుతూ ఈ యొక్క అవార్డు నాపై మరింత బాధ్యత పెంచిందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తాను మరింత ముందుకు వెళతానని తెలిపారు.

## ఓసిపి-2 ఉపరితల గనిని సందర్శించిన -డైరెక్టర్ ఇ, ఎం ఆపరేషన్స్




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 21 అక్షరం న్యూస్:**

రామగుండం-3 ఏరియా లోని ఓసిపి-2 ఉపరితల గనిని మంగళవారం డైరెక్టర్ (ఇ అండ్ ఎం, ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు సందర్శించారు. ముందుగా సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఉత్పత్తి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగంగా యంత్రాల వినియోగంతో పాటు రూపొందించిన ఇతర ప్రణాళికలు, తీసుకుంటున్న భద్రతా చర్యల గురించి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు డైరెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఓ.బి (మట్టి వెలికితీత) రోజువారి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, యంత్రాలను పూర్తి స్థాయి లో వినియోగించి, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. వారితో పాటు ఏరియా ఇంజినీర్ వై.విజయశేఖరబాబు, ఎస్వోటుజిఎం గుంజపడుగు రఘుపతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్ర శేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, అడిషనల్ మేనేజర్ కోల శ్రీనివాస్, సర్వే అధికారులు తోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

## కేశోరం ఫ్యాక్టరీ కార్మికులకురోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన సదస్సు స్వీయ రక్షణ కోసం హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో బసంత నగర్ కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ ప్లాంట్ ఆవరణ లో మంగళవారం సాయంత్రం ట్రాఫిక్ రూల్స్, రాష్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్, హెల్మెట్, సీట్ బెల్ట్, వాహన ధ్రువీకరణ పత్రాల ఉపయోగం పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ కుమార్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్క ఎంప్లాయి విధిగా ఇంటి నుండి బయటకు వెళ్తున్నారంటే హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని డ్యూటీ సమయం కంటే ముందుగానే బయలుదేరాలని, తొందరపాటు తో అతి వేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి స్వీయ రక్షణ ముఖ్యం అని కావున ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి అదేవిధంగా తమ వెహికల్ కి ఇన్సూరెన్స్ తీసుకొని ఉండాలి. మద్యం సేవించి వాహనాలు నడపరాదు మరియు అతివేగంగా అజాగ్రత్తగా సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదు. ఫోర్ వీల్ వాహనాలు నడిపినప్పుడు అందరూ సీట్ బెల్ట్ ధరించి ఉండాలి. ప్రతి ఒక్కరూ కుటుంబం పట్ల సమాజం పట్ల బాధ్యతగా ఉండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలి తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలి. మన నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల కొన్ని కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ ప్లాంట్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డిసెక్యూరిటీ ఇంచార్జ్ రవీందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ



**సూర్యాపేట/ నేరేడుచర్ల /జనవరి 21 (అక్షరం న్యూస్):**
పి ఆర్ టి యు నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు య డ వెల్లి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జడ్.పి.హెచ్.ఎస్ నేరేడుచర్ల పాఠశాల యందు ఈరోజు సాయంత్రం మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా నూతన డైరీ ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమం గురించి అధ్యక్షులు వై సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పి ఆర్ టి ఓ నేరేడుచర్ల మండల శాఖలో పనిచేయుచున్న రాష్ట్ర జిల్లా మండల బాధ్యులకు నూతన డైరీలను అందించడం వల్ల ఉపాధ్యాయుల వివిధ సమస్యల పట్ల జీవోలను చదివి పరిష్కరించుటకు డైరీ ఉపయోగపడుతుందని తెలియజేశారు పిఆర్టియు సంఘం ఉపాధ్యాయ సమస్యల సాధించడంలో ముందుంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు పెంచిన కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎల్ శ్రీనివాసరావు జడ్పిహెచ్ఎస్ దాచారం జిహెచ్ఎం బాలు జడ్పీహెచ్ఎస్ సోమవారం జిహెచ్ఎం ఆర్ శ్రీనివాస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మామిల్ల శ్రీనివాస్ రెడ్డి కందిమల్ల సైదులు కట్టా శ్రీనివాస్ రెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు మాజీ మండల అధ్యక్షులు చల్ల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావద్దీప్లా నాయక్ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్ జిల్లా కార్యదర్శిలు పోలిశెట్టి శ్రీధర్ రౌతు సత్యనారాయణ మండల అసోసియేట్ అధ్యక్షులు మూలగుండ్ల వెంకటరెడ్డి నాగయ్య పుల్లయ్య జానకి రాములు రామ్మూర్తి బి.కృష్ణారెడ్డి సైదిరెడ్డి బి వెంకటేశ్వర్లు కురువెల్ల శ్రీనివాస్ ఉపాధ్యాయురాలు నాగమణి సరస్వతి ఎం బాలు ఎం బాలు మొదలగు వారు పాల్గొన్నారు

## అనారోగ్యంతో వ్యక్తి మృతి



మహబూబాబాద్ జిల్లా/గంగారం /జనవరి 21 (అక్షరం న్యూస్)
గంగారం మండలం లోని మామిడి గూడెం గ్రామానికి చెందిన జనగం పెంటయ్య తండ్రి ముత్తయ్య వయస్సు 50 అనారోగ్యం తో వరంగల్ యంజియం చికిత్స పొందుతూ సోమవారం రాత్రి 9-30 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి.

# అర్హులందరికి సాచురేషన్ పద్ధతిలో ప్రభుత్వ పథకాల అమలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### నూతన కార్యక్రమాల లబ్ధిదారుల జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి
### జూలపల్లి మండలం చీమల పేట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి , ప్రతినిధి జనవరి -21 అక్షరం న్యూస్**
ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన కార్యక్రమాలను అర్హులందరికీ సాచురేషన్ పద్ధతిలో అమలు చేస్తామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జూలపల్లి మండలం చీమల పేట గ్రామంలో 4 నూతన కార్యాక్రమాల అమలు పై నిర్వహించిన గ్రామ సభలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న 4 కార్యక్రమాలను అర్హులైన లబ్దిదారులకు సాచురేషన్ పద్దతిలో పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యమైన పూర్తి భూమి ఎకరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.గ్రామంలో రైతు రుణమాఫీ జరిగిన రైతులు, సన్న రకం పంటకు బోనస్ వచ్చిన రైతుల వివరాలను సైతం అంటించామని అన్నారు. చీమల పేట గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మార్గదర్శకాల ప్రకారం వ్యవసాయ భూమి లేని 24 రైతు కుటుంబాలను గుర్తించామని, వీరికి 12 వేల రూపాయలు రెండు విడతల్లో జమ చేయడం జరుగుతుందని, దీనికి సంబంధించి జాబితా గ్రామంలో ప్రదర్శించామని, ఏదైనా అభ్యంతరాలు ఉన్నా, ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని పరిశీలించి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. 2023 లో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి గ్రామంలో 66 మంది రేషన్ కార్డుల కొత్తగా అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించే అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను పరిశీలించి గ్రామంలో ఇండ్ల స్థలం ఉన్న 151, ఇండ్ల స్థలం లేని 13 మాది అర్హులను ఎంపిక చేశామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తు అందించాలని కలెక్టర్ తెలిపారు. లిఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,లి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షల కు పెంపు , గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి 4 కొత్త కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని, అదేవిధంగా రెండవ సంవత్సరం ప్రారంభంలోనే మరో నాలుగు నూతన కార్యక్రమాలు అమలుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. పేదల పై ఎటువంటి భారం వేయకుండా సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గతంలో వడ్ల అమ్ముకునే సమయంలో రైస్ మిల్లర్ల వద్ద కటింగ్ సమస్యలు ఉండేవని, మన ప్రభుత్వంలో ఎక్కడ కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేసి 48 గంటలలో రైతుల ఖాతాలో నిధులు జమ చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందజేశామని అన్నారు. గతంలో పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని మోసం చేసినప్పటికీ, మన ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కార్యాచరణ ప్రారంభించిందని అన్నారు. రైతు కూలీల గురించి ఆలోచించి ప్రభుత్వం రెండు విడత లలో 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. చీమల పేట గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులకు తప్ప మిగిలిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. చీమల పేట గ్రామంలో 200 పై చిలుకు రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, మండల ప్రత్యేక అధికారి శంకర్, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సదరం సర్టిఫికెట్ 24 గంటలలో పొందవచ్చు ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 21 అక్షరం న్యూస్**
ఇకనుంచి సదరన్ సర్టిఫికెట్ కేవలం 24 గంటల్లో పొందవచ్చని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు క్యాంపుకు హాజరైన తరువాత జారీ చేసే సదరం సర్టిఫికెట్ గతంలో రోజుల తరబడి సమయం పట్టేదని , ఇక నుంచి కేవలం 24 గంటల వ్యవధిలో జారీచేసి అందించడం జరుగుతుందని ఈ ద్రపత్రాలను కలెక్టరేట్లోని (ఐ.డి.ఓ. సి) జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయంలో 24 గంటల తర్వాత పొందవచ్చని ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నాసో ఒలింపియాడ్ లో గోల్డ్ మెడల్స్ సాధించిన గాయత్రి విద్యార్థులు




**పెద్దపల్లి టౌన్ జనవరి 21 అక్షరం న్యూస్**
ఇటీవల నిర్వహించిన నాసో ఒలింపియాడ్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9 వ తరగతి విద్యార్థులు కర్ర రుహిక అల్లెంకి మహాలక్ష్మి నూర్ ఫాతిమా ఎన్. హరిణి ఎన్. శ్రీహిత 7వ తరగతి ఎ. సాత్విక్ తేజ ఎం. మన్విత్ ఎ. హవిష్ జై 6 వ తరగతి మరియు కె. వర్షిక 3 వ తరగతి లు గోల్డ్ మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రాలు పొందినట్లు మరియు ఎస్. అక్షయ, కె. శివ స్వరూప్ 5 వ తరగతి ఎస్. యశస్వి 7 వ తరగతి లు ప్రశంసా పత్రాలు పొంది లెవల్ -2 కి ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్ లో రాయబోయే వివిధ పోటీ పరీక్షల పట్ల పిల్లల్లో ఇప్పటినుండే అవగాహన కల్పించి వారికి పోటీ పరీక్షల పట్ల భయాన్ని తొలగించి వారు బాగా రాణించేలా ప్రోత్సహించాలనే ఆలోచనతో పాఠశాల నుండి వివిధ ఒలింపియాడ్ పరీక్షలు రాయిస్తున్నట్లు తెలిపారు మా కృషికి ప్రోత్సాహానికి మా విద్యార్థులు సాధిస్తున్న ఈ పతకాలే నిదర్శనం అని అన్నారు అనంతరం ఆయన లెవల్ -2 కి అర్హత సాధించిన విద్యార్థినీ విద్యార్థులను విద్యార్థులకు మార్గ నిర్దేశం చేసిన ఉపాధ్యాయులను అభినందించి విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ బి ఆర్ స్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి నిరుపేద ముస్లిం యువతి వివాహం సందర్భంగా 20000/- రూపాయల ఆర్థికసాయం



**జ్యోతి నగర్ జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
స్థానిక 28 డివిజన్ వినోబానగర్ కు చెందిన నిరుపేద ముస్లిం యువతి వివాహం సందర్భంగా స్థానిక డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల అభ్యర్థన మేరకు బి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తన వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా యువతి వివాహానికి మంగళవారం 20000/- రూపాయల ఆర్థికసాయం అందించారు.ఈ 20000 వేల రూపాయల ను కార్పొరేషన్ కో అప్షన్ మెంబర్ తస్నిమ్ బాను జాహిద్ పాషా మరియు ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు షేక్ హాజీ అలీ డివిజన్ అధ్యక్షుడు కొండ సురేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ మెంబర్ తస్నిమ్ బాను మాట్లాడుతూ యువతి కి తండ్రీ చనిపోయారు తల్లి పక్షవాతం తో బాధ పడుతున్నారు ముగ్గురు ఆడపిల్లలలో ఒకరైన నస్రిన్ వివాహానికి సహాయం చేసిన రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి కి నియోజకవర్గ ముస్లిం కుటుంబాల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోయిల రవి, పొలాడి శ్రీనివాసరావు, హస్సన్, మునవర్, వంశీ క్రిష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ షఫీ ఖాన్, మొయిన్ ఫారూఖ్,రాజ్ మోహమ్మద్ తదితరులు అత్యధిక సంఖ్యలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో వార్డు సభలు ప్రారంభం




**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు , ఆహార భద్రత కార్డులు అందజేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్న వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 1, 2, 6,7, 11, 12, 16, 17, 21, 22, 26, 27, 31. 32, 36,37, 41, 42, 46, 47 డివిజన్ లలో వార్డు సభలు నిర్వహించగా 31 వ డివిజన్ , 27 వ డివిజన్ లలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ప్రజాపాలన లో ఇందిరమ్మ ఇళ్ల కొరకు సుమారు 35, 000 ధరఖాస్తులు రాగా క్షేత్ర పరిశీలన చేసి 28, 539 మంది పక్కా ఇల్లు లేని వారీగా గుర్తించడం జరిగిందని అన్నారు. ఇందులో 1790 మంది స్వంత స్థలం కలిగి ఉండగా 26, 749 మంది కి స్వంత స్థలం లేదని గుర్తించడం జరిగిందని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్. రాజ్ ఠాకూర్ , జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో అర్హుల%శీ%దరికీ ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు.31 వ డివిజన్ లో నిర్వహించిన వార్డు సభలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 3179 ధరఖాస్తులు రాగా 2701 కుటుంబాలు కొత్త ఆహార భద్రతా కార్డుల జారీ కి అర్హులయ్యారని అన్నారు. మరో 9704 మంది రేషన్ కార్డుల్లో తమ కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం తదితర సవరణల కొరకు ధరఖాస్తు చేసుకోగా వాటిని కూడా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఈ జాబితాలో పేర్లు లేని వారు తెల్ల కాగిత%శీ%పై తమ పేరు , కుటుంబ సభ్యుల పేర్లు , ఆదార్ సంఖ్యలు , చిరునామా , ఫోన్ నెంబర్ , కులం తదితర వివరాలు రాసి ధరఖాస్తు సమర్పిస్తే కూడా నమోదు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రాధాన్యతా ప్రకారం అర్హత పొందిన వారికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరుగుతుందని అన్నారు.పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) దాసరి వేణు మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. జాబితాలో పేరు రాక వార్డు సభల్లో ధరఖాస్తు ఇవ్వలేకపోయిన వారు తరువాత ప్రజా పాలన కేంద్రాల్లో కూడా ఇవ్వవచ్చని అన్నారు.ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి , కల్వల శిరీష సంజీవ్ , కార్పొరేటర్లు మహంకాళి స్వామి , ముస్తాఫా , రామగుండం మండల తహసిల్దార్ కుమార స్వామి , వన్ టౌన్ సి ఐ ఇంద్ర సేనా రెడ్డి , నగర పాలక సంస్థ ఇ ఇ రామన్ , జమీల్ పాషా , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా బుధవారం 3, 4, 8. 9. 13, 14, 18, 19, 23, 24, 28, 29, 33, 34, 38,39, 43, 44, 48, 49 డివిజన్ లలో వార్డు సభలు జరగనున్నాయి.





## 26 నుండి అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల జారీ

### మున్సిపల్ పరిధిలో ప్రజాపాలనా కార్యక్రమం చేపట్టిన మున్సిపల్ కమిషనర్
### ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ



**పెద్దపల్లి టౌన్ జనవరి 21 అక్షరం న్యూస్**
రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ లబ్ధిదారులకు నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు నూతన రేషన్ కార్డుల జారీ యొక్క పంపిణీ కార్యక్రమం చేపడుతున్నందున పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో చేపట్టడం జరిగింది 1,7,13,19,25,31,2,8,14,20,26 మరియు 32 వార్డులో సభలు నిర్వహించారు ఈకార్యక్రమనికి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలు పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి వార్డుకి ఒక్క స్పెషల్ ఆఫీసర్ వార్డు ఆఫీసర్ వార్డు కౌన్సిలర్ వార్డు ప్రజల సమక్షంలో వార్డు సభ నిర్వహించుకుని సభలో ఆమోదం తెలుపుకొని పై ఆఫీసర్ కి నివేదించడం జరుగుతుందని అనంతరం జనవరి 26వ తేదీన లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారు పేర్లు రనట్లయితే ఆందోళన చెందవాల్సిన అవసరం లేదని మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన కౌంటర్లో దరఖాస్తు చేసుకోగలరని ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని అన్నారు ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు మున్సిపల్ సిబ్బంది మరియు మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నియామకం

**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ జనవరి 21(అక్షరం న్యూస్)**



కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశనీకి ముఖ్య అతిధిగా విచ్చేసిన అభివృద్ధి ప్రధాత ధనసరి సీతక్కపంచాయతీరాజ్%డ%గ్రామీణభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గారు మరియు కొత్తగూడ కాంగ్రెస్ మండల కమిటీ సభ్యుల ఏకగ్రీవ తీర్మానం మేరకు కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఎన్నికైనసిరిగిరి సురేష్ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ నా ఎన్నిక ను అమోదించిన మన మంత్రి వర్యులు ధనసరి సీతక్క గారికి మరియు మండల అధ్యక్షులు వజ్జ సారయ్య. పీసీసీ జనరల్ సెక్రటరీ చల్ల నారాయణ రెడ్డి.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి..డీసీసీ జనరల్ సెక్రటరీ బానోత్ రూపుసింగ్.డీసీసీ ఉపాధ్యక్షులు వీరనేని వెంకటేశ్వర్రావు.మాజీ జడ్పీటీసీ కారోజు రమేష్ గార్లకు కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ కృతజ్ఞతలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరు పేరు ధన్యవాధములు.. తెలిపారు..

## టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**మహబూబాబాద్ జిల్లా /కొత్త గూడ/ జనవరి 21 (అక్షరం న్యూస్)**

కొత్త గూడ మండలంలోని పోగుళ్లపల్లి టిఆర్ఎస్ పార్టీకి చెందిన గాడుదల సారయ్య చిన్నాల మల్లేష్ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిక వీరిని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కమిటీ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి పిలుపులో భాగంగా పొగుళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేగల భద్రయ్య నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వీరికి కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో సారన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు రైతులకు మహిళలకు అనేక సంక్షేమ పథకాలు నిస్వార్ధంగా నిరుపేదలకు అందుతున్నాయి అందుకే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు రానున్న స్థానిక ఎన్నికల్లో క్లీన్ షిప్ చేసి భారీ విజయాన్ని గాంధీభవన్ కు కానుకగా ఇస్తామని సారన్న తెలిపారు ఈ కార్యక్రమంలో బానోతు రూప్సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి , బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, కాడబోయిన జంపయ్య మాజీ వైస్ ఎంపీపీ, కే దాసు ప్రసాద్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు,ొప్పరి కుమార్ ఈసం స్వామి రాంపూర్ మాజీ సర్పంచ్నునవత్ ఈరియా నాయక్, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ జనరల్ బాడీ సమావేశం...





**సూర్యాపేట/ నేరేడుచర్ల/జనవరి 21 (అక్షరం న్యూస్):**

మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషికి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్ అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మున్సిపాలిటీలో 21 అంశాలపై జనరల్ బాడీ ఆమోదం తెలిపిందన్నారు.రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేశాడన్నారు.అన్ని వార్డులలో సీసీ రోడ్లు,డ్రైనేజీలు,స్ట్రీట్ లైట్లు నిర్మించామని,15 కోట్లతో పట్టణ అభివృద్ధి పనులను మరో వారంలో ప్రారంభిస్తామన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీగా పథకాల అమలును ప్రజలకు తెలియజేయాలన్నారు.రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా,వ్యవసాయ కూలీ భరోసా, అన్ని పథకాలు అమలు అవుతాయన్నారు.పెండింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్,మున్సిపల్ కమిషనర్, వార్డుల కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన వార్డు సభలు



**సూర్యాపేట నేరేడుచర్ల జనవరి 21 (అక్షరం న్యూస్):**

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల జాబితా సిద్ధం చేసి,వార్డు సభల ఆమోదం కోసం ఈనెల 21 నుండి 24 వరకు వార్డుల వారిగా సభలు నిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని 1,2,8, వార్డులలో వార్డు సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా రేషన్ కార్డుల జాబితా, ఇందిరమ్మ ఇండ్ల జాబితా,రైతు భరోసా అనర్హుల జాబితా చదివి వార్డు ప్రజలకు వినిపించి ఆమోదం పొందారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మాట్లాడుతూ...అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, రైతు భరోసా అందిస్తామన్నారు. లిస్టులో పేరు రాని వాళ్ళు మున్సిపల్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# సేవ చేసే భాగ్యం అందరికీ రాదు

## మానవసేవే.... మాదవసేవ

**సంతృప్తిగా చేసే సేవ ఒక్కరోజైనా గొప్ప అనుభూతి.. ఉత్కల జననీ సేవా సమితి చైర్మన్ బీరెన్ కుమార్ దాస్ సంవత్సర కాలంగా ప్రతి నెల చివరి ఆదివారం 300 మంది క్యాన్సర్ బాధితులకు ఉచిత భోజనం, ఇతర సేవా కార్యక్రమాలు..**

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21 (అక్షరంన్యూస్)**

సేవ చేసే భాగ్యం అందరికీ రాదని, మానవసేవే మాదవసేవని ఉత్కల జననీ సేవా సమితి చైర్మన్ బీరెన్ కుమార్ దాస్ అన్నారు. హైదరాబాద్ లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ముందు "ఉత్కల జననీ సేవా సమితి" ఆధ్వర్యంలో ప్రతి నెల చివరి ఆదివారం సుమారు 300 మందికి పైగా క్యాన్సర్ బాధితులకు రైస్, వెజ్ మిక్స్ కర్రీ, పప్పు, ఊరగాయ, ఒక ఫ్రై, పెరుగుతో అన్నం సమృద్ధిగా వడ్డించడం జరుగుతోంది. ఈ సందర్భంగా "ఉత్కల జననీ సేవా సమితి చైర్మన్ బీరెన్ కుమార్ దాస్" మాట్లాడుతూ... ప్రతి మనిషిలో తాను, తన కుటుంబం, తన సంపాదన పేరుతో... బంధుత్వం తగ్గిపోతూ మానవత్వాన్ని మరచిపోతున్నారన్నారు. ఎంత సంపాదించినా పోయేటప్పుడు ఏమీ తీసుకుపోమన్నారు. ప్రస్తుత కాలంలో మానవుడు చేస్తున్న తప్పిదాల వల్ల వాతావరణంలో మార్పులు, తినే వస్తువులు, పంట పొలాలు, కూరగాయలు, పాలు, చికెన్, మటన్లు అన్ని కలుషితం అయిపోయి భయంకరమైన వ్యాధులతో మానవుని జీవితం సగానికే పడిపోయిందన్నారు.

నెలకు ఒక్కరోజైనా చేతనైనది అందించి చేసే సేవ ఎంతో సంతృప్తినిస్తుందని చైర్మన్ బీరెన్ కుమార్ దాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాలు ప్రకారం.. హైదరాబాద్ లో వివేకానంద నగర్ లో విడివిడిగా వివిధ ఉద్యోగాలు, వ్యాపారాలను నగరంలోని వివిధ ప్రాంతాల్లోనే పనిచేసే మిత్రులందరం కలిసి 'ఉత్కల జననీ సేవా సమితి'గా ఏర్పాటు చేసుకున్నాం. అన్నదానం మహాదానమనే నిర్ణయానికి వచ్చి ప్రతి నెల రెండవ వారంలో మీటింగ్ ఏర్పాటు చేసుకొని ఉన్నదానిలోనే విరాళంగా ఆర్థిక సాయం అందించి నెలలో చివరి ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు లేచి అన్ని కూరగాయలు, బియ్యం వివిధ సరుకులతో వంట ఏర్పాటుచేసుకొని 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వచ్చి సుమారు 300 మందికి పైగా క్యాన్సర్ బాధితులకు రైస్, వెజ్ మిక్స్ కర్రీ, పప్పు, ఊరగాయ, ఫ్రైస్, పెరుగుతో అన్నం సమృద్ధిగా వడ్డించి, మనుషులందరూ సమానం అనే నినాదంతో మా సభ్యులు కూడా అక్కడే అన్నం తిని ఆ రోజు బాగా పని చేసిన సమితి సభ్యులను అక్కడే శాలువతో సన్మానించడం జరుగుతుందన్నారు. గత నెల చివరి ఆదివారం బేగంపేట రైల్వే స్టేషన్లో, పివిల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి దగ్గర 100 మందికి కప్పుకోవడానికి రగ్గులు పంపిణీ చేశారు. ఇలా గత సంవత్సర కాలంగా వివిధ రూపాలలో సేవలు అందిస్తున్నామని ఒక్కరోజైనా ఈ సేవా ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. మానవుని రూపంలో దేవుడు సహాయం చేస్తారు అనే నానుడి 'ఉత్కల జననీ సేవా సమితి సభ్యుల' రూపంలో క్యాన్సర్ బాధితులకు కనబడుతోంది. ఈ కార్యక్రమంలో ముఖ్య సభ్యులు బికాష్, మనోజ్, రంజాన్, సంజయ్ దాదా, బికాష్, ఖాన్ సాహెబ్, ప్రతాప్ రావు, శ్రీకాంత్, బసంత్, జ్యోతి రంజన్, చిట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# ఆక్రమంగా మట్టి తవ్వుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## జాఫర్ గూడెం రైతులు ఆందోళన

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జనవరి 21:ం**

జాపర్ గూడెం గ్రామంలో ఆక్రమంగా మట్టి తవ్వుతున్న వారిపై చట్టపరంగా చర్యలుతీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తు మంగళవారం అందోళన చేపట్టారు. గ్రామానికి అనుకొని ఉన్న వ్యవసాయ భూమిని హైదరాబాద్ కు చెందిన వ్యక్తి కొనుగోలు చేసి ఆ భూమి పక్కన ఉన్న గుట్ట నుండి ఆక్రమంగా మట్టి తవ్వుతుండడమే కాకుండలు బండ రాళ్లను తొలగించడానికి బ్లాస్టింగ్లు చేపడుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. బ్లాసింగ్లు చేపట్టడం వల్ల గ్రామం లోని ఇళ్లు దెబ్బతింటున్నాయని, గుట్ట నుండి మట్టిని తవ్వి తరలించడం వల్ల భవిష్యత్తులో గ్రామానికి ప్రమాదం సంభవించే అవకాశముందని గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమంగా మట్టి తవ్వుతుండడంతో పాటు బ్లాస్టింగ్లు చేపడుతున్న వారిపై సంబంధిత అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్టులు డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోకల వెంకటయ్య, వారాల రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు.




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి21/అక్షరం న్యూస్:**

-మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు అందజేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందని అయిజ మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ రాజయ్య పేర్కొన్నారు. మంగళవారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో వైస్ ఛైర్మన్ నర్సింహులుతో కలిసి వార్డు సభలో పాల్గొన్నారు. ఇప్పటివరకు రేషన్ కార్డు లేని వారు, కొత్తగా పెళ్లయిన వారు సంబంధిత వార్డు స్పెషలాఫీసర్,ఆర్పీలకు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## డివైడర్పై మహనీయుల విగ్రహాలు నెలకొల్పాలి




**గద్వాల జిల్లా/అయిజ మండలం/జనవరి21/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలో అయిజ మున్సిపాలిటీ కొత్త బస్టాండ్ నుంచి కర్నూలు చౌరస్తా వరకు ఉన్న డివైడర్పై మహనీయుల విగ్రహాలను నెలకొల్పాలని అఖిలపక్ష కమిటీ నాయకులు ఆంజనేయులు,రంగు మద్దిలేటి,విజయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ రాజయ్యను కలిసి వినతి పత్రం సమర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషిచేసిన మహాపురుషుల విగ్రహాలు నెలకొల్పాలని కోరారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ గోపాల దాసుల ఆరాధన ఉత్సవాలు



**గద్వాల జిల్లా/అయిజ మండలం/జనవరి21/అక్షరం న్యూస్:-**

అయిజ మండల పరిధిలోఉత్తనూరు గ్రామంలో గణపతి అంశ సంభూతులైన ఉత్తనూర్ శ్రీ గోపాల దాసుల వారి ఆరాధన ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ గోపాల దాస మూల సంస్థాన ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే ఆరాధన కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూర్వారాధన సందర్భంగా పవమాన హెూమం, పూజలు, అభిషేకాలు, నిర్వహించారు.

# అక్షరం క్యాలెండర్ ఆవిష్కరణ









**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి 21(అక్షరం న్యూస్)**

గంగారం మండల కేంద్రము లోని బిఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడె నాగ జ్యోతి మరియు గంగారం మండల అధికారులు తహశీల్దార్ సత్య నారాయణ ఎస్సై లు రవికుమార్ కుశ కుమార్ ఎంపిడివో అప్పారావు చేతుల మీదుగా అక్షరం దిన పత్రిక క్యాలెండర్ 2025 వ సంవత్సరం వార్షిక క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడె నాగ జ్యోతి మాట్లాడుతూ అక్షరం దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతూ పాఠకులకు చేరువవుతున్న శుభ సందర్భంగా ప(తిక యాజమాన్యానికి పాత్రికేయులకు అభినాదనలు జేశారు అలాగే అనేక సా మస్యాత్మ క అంశాలను వెలుగులోకి తీసుకు వచ్చి (పజలకు ప్రభుత్వానికి వారధిగా అక్షరం దినపత్రిక పని చేస్తుందని అభినందించారు ఈకార్యక్రమంలో వివిధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామసభను ప్రారంభించిన

## వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్..

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 21 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ ఒకటో వార్డు లో ప్రజా పాలన గ్రామసభని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ జైపాల్ ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమం నేటి నుంచి ప్రారంభించామ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు పథకాలు అమలు చేస్తానని ప్రకటించిన నేపథ్యంలో ఆయా సంక్షేమ పథకాల అమలకు శ్రీకారం చుట్టింది అందులో భాగంగా ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల్లో అర్హులైన వారికి న్యాయం చేయాలని ఉద్దేశంతో పరిపాలనను వారి ముంగిట్లో తీసుకొచ్చేలా నేటినుంచి ప్రజా పాలన గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ కార్యాల్లో మీ సేవ కేంద్రాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా అధికారుల గ్రామాల సభల్లో ప్రజలను దరఖాస్తు తీసుకునేలాగా ప్రణాళిక రూపొందించింది అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు వచ్చేలా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణు ఒకటో వార్డు కౌన్సిలర్ మ్రి కంటి దేడి కుమారి వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు..





## డిప్లోమా ఫలితాల్లో యస్.బి.ఐ.టి విద్యార్థుల విజయ దుందుభి..

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21 (అక్షరంన్యూస్)**

నిన్న స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యూకేషన్ వారు ప్రకటించిన డిప్లోమా ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలలో యస్.బి.ఐ.టి. కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలను సాధించారు. సి.యస్.సి. విభాగము నుండి 4 గురు, ఈ.సి.ఈ., విభాగము నుండి 3 గురు, ఈ.ఈ.ఈ. నుండి 2 విద్యార్థులు 9.8 మార్కులు సాధించారు. సి.యస్.సి. నుండి 11 మంది, ఈ.సి.ఈ., నుండి 7 గురు, ఈ.ఈ. ఈ. నుండి 4 గురు విద్యార్థులు 9.5 మార్కులు సాధించారు.ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, డా" జె. రవీంద్రబాబు, డా" యస్. శ్రీనివాసరావు, ఏ.ఒ. జహారుద్దీన్ మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.


# కెడీసీసీ బ్యాంకు ముందు రుణమాఫీ కాలేదని రైతుల ధర్నా





### -అనంతరం బ్యాంక్ అధికారులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 21 అక్షరం న్యూస్:**



ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ (కేడీసీసీ) సెంటినరీ కాలనీ బ్యాంకు ముందు రుణమాఫీ లిస్టులో పేరు వచ్చిన రుణమాఫీ కాలేదని రత్నాపూర్ ఆదివారం పేట బేగంపేట కలవచర్ల కు చెందిన 53 మంది రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన గొర్రె కొమురయ్య ఆధ్వర్యంలో రుణమాఫీ కాలేదని సెంటినరీ కాలనీ కేడీసీసీ బ్యాంక్ అధికారులపై రామగిరి పోలీస్ స్టేషన్ మహిళా ఎస్సై దివ్య పురుషోత్తం కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, మాకు ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ (కేడీసీసీ) బ్యాంకులో ఖాతాదారులమని ఈ బ్యాంకు నుండి పంట రుణం క్రాప్ లోన్ తీసుకున్నామని అన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీలో లిస్టులో మా పేరు వచ్చిన కానీ బ్యాంకు అధికారులు తప్పిదం వలన నాతోపాటు 53 మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదు అన్నారు. కాబట్టి నాకు నాతో పాటుగా 53 మంది రైతుల పేర్లు రుణమాఫీలో వచ్చిన కూడా బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం వలన మా రుణమాఫీ కానందున దీనిపై విచారణ జరిపి మాకు న్యాయం చేయగలరని వారు అన్నారు. రైతులకు మద్దతుగా రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, కాంగ్రెస్ నుండి జికే యాదవ్, బిజెపి నుండి ములుమూరు శ్రీనివాస్, కొండు లక్ష్మణ్, బిఆర్ఎస్ నుండి మారగోని కుమార్, బొంకూరి పోశం, తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.సాంకేతిక కారణాలతో నిధులు వాపసుపోయినవి మేనేజర్ ఎల్, గాంధీ నాయక్..సాంకేతిక కారణాలతో రుణమాఫీ లిస్టులో వచ్చిన రైతుల రుణాల నిధులు వాపస్ పోయాయని (కేడీసీసీ) ది కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకు లిమిటెడ్ హెడ్ ఆఫీస్ నుండి ప్రభుత్వానికి నివేదిక పంపించారని త్వరలోనే నివేదిక రావడంతో రుణమాఫీ జరుగుతుందని రైతులు ఆందోళన చెందవద్దని మేనేజర్ గాంధీ వివరణ ఇచ్చారు.

# ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

### -అయిజ ఇంచార్జి పి శ్రీనివాసరావు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి21/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలో వెంకటాపురం స్టేజిలో రోడ్డు ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మరియు రోడ్ సేఫ్టీ నిబంధనల గురించి అవగాహన కల్పిస్తున్న అయిజ ఇంచార్జి ఎస్సై శ్రీనివాసరావు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వడం చాలా ప్రమాదకరమని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ నడపాలని అన్నారు సైబర్ క్రైమ్ గురించి మాట్లాడుతూ ఆన్లైన్లో చాలా రకాలుగా మోసాలు జరుగుతున్నాయి మొబైలు చాలా జాగ్రత్తగా యూస్ చేయాలని అన్నారు. ఎవరు అడిగినా మీ పర్సనల్ ఇన్ఫర్మేషన్ ఓటిపి చెప్పరాదని అలాగే సోషల్ మీడియాలో వచ్చే లింకులను తెలియకుండా క్లిక్ చేయవద్దని అని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు కానిస్టేబుల్ శ్రీనివాస్,రవి పాల్గొన్నారు

# కులారిఘాట్ బూటకపు ఎన్కౌంటర్ను ఖండించండి

### ఏఐఎఫ్టియు ఆర్ సి ఎస్ విజ్ఞప్తి.

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఒరిస్సా -చత్తిస్గడ్ సరిహద్దుల్లో నరమేధం నిలిపివేయాలి.నక్సలి జంఅణిచివేతపేర తేదీ 21-1-2025నాడు గారియా బంద్ జిల్లా కులరిఘాట్ వద్ద మావోయిస్టులపైసాయుధ పోలీసులు ఏకపక్షంగాజరిపిన కాల్పుల్లో అసువులుబాసిన వీరులందరికి విప్లవజోహార్లు అర్పిస్తున్నాంఅనిమాతంగి రాయమల్లు మేకల పోచమల్లు ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు వెల్తురు సదానందం రైతుకూలీ సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి తుటిచెర్ల రత్నకుమార్ రాష్ట్రసహాయ కార్యదర్శి తెలిపారు. అంబానీ -ఆదానికి దేశంలోని సహజసంపదలుదోసిపెట్టడానికే మోడీ -అమిత్ షా లు ఈ నరమేధనికి సిద్దపడ్డారు. అడవుల్లోని లక్షలకోట్ల విలువైన అటవీసంపద తర్లించడానికే మోడీ సర్కార్ అడవులను రక్తపుటేర్లలో ముంచేస్తుంది.దేశంలో ప్రజాస్వామికహక్కులు రోజురోజుకు హరించవేయబడుతున్నాయి. మతోన్మాదం పెరిగిపోతుంది. ప్రజాస్వామిక వాదులపై ,ప్రజలపై,అణిచివేత తీవ్రతరంచేస్తున్నాయి.కులరి ఘాట్ లో అమరులైన సిపిఐ మావోయిస్టు నాయకులు కామ్రేడ్ చలపతి, మనోజ్, మిగతా కామ్రేడ్స్ అందరికి అఖిలభారతకార్మిక సంఘాలసమాఖ్య ఏఐఎస్టియు రైతుకూలీ సంఘం తెలంగాణరాష్ట్ర కమిటీ లు విప్లవ జోహార్లు, అర్పిస్తున్నాయి. ఆపరేషన్ కాగర్ ను వెంటనే రద్దుచేసి,అడవుల్లోనీ సాయుధపోలీస్ బలగాలను వెనక్కిరప్పించాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం



# మొక్క జొన్న పీచుతో టీ

మొక్కజొన్న అంటే అందరికీ ఇష్టమే.ఈ కాలంలో విరివిగా దొరికే ఇవి రుచితోనే కాదు ఆరోగ్యంలోనూ ఎంతో ఉపయోగపడతాయి. మనకు తెలియని విషయం వాటిని ఒలిచిన తర్వాత వచ్చే పీచులో కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయట.మొక్కజొన్న పీచులో క్యాల్షియం, విటమిన్ బీ2, సీ, కేలు అధికంగా ఉంటాయి. ఈ పీచుతో టీ కాచుకుని కూడా తాగొచ్చు.కిడ్నీలను డిటాక్స్ చేసుంది.. మొక్కజొన్న పీచు మూత్రపిండాలకు దివ్యౌషధంలా పని చేస్తుంది. ఇది కిడ్నీలో ఉండే ప్రమాదకరమైన టాక్సిన్లు తొలగించి, రాళ్లు తొలగించడానికి ఉపయోగపడతాయి. మొక్కజొన్న పీచుతో తయారు చేసిన టీ తాగితే మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా నియంత్రించవచ్చు.యూరిన్ ఇన్ఫెక్షన్.. దీనిలో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది మూత్రనాళంలో మంటను తగ్గిస్తుంది. అలాగే మూత్రంలో బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపి ప్రోస్టేట్ గ్రంధిని ఆరోగ్యంగా ఉంచుతుంది.షుగర్... మొక్కజొన్న పీచులో ఫైబర్, విటమిన్లు, మినరల్సు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల రక్తంలోని చక్కెర స్థాయిని పెరగనివ్వవు. అంతే కాదు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచే ఇన్సులిన్ హార్మోన్ను నియంత్రించే గుణాలు దీనిలో మెండుగా ఉన్నాయి. మధుమేహం ఉన్నవారు రోజూ ఈ పీచుతో టీ కాచుకుని తాగితే చెక్కర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.బరువుకు... దీనిలో ఉండే పీచు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీవక్రియను పెంచుతుంది. శరీరంలో ఉండే చెడుకొవ్వులను బయటకు పంపంచి బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. అదనపు కొవ్వును కరిగిస్తుంది కూడా..



# ఈ ఆహారంతో వృద్ధాప్య ఛాయలు దూరం..

ముఖంపై ముడతలతో త్వరగా కొందరిలో వృద్ధాప్యఛాయలు కనిపిస్తాయి. కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకుంటే ఈ ప్రమాదానికి దూరంగా ఉండొచ్చంటున్నారు నిపుణులు.క్యాబేజీ.. ఏ,సీ,డీ విటమిన్లతోపాటు ఇండోల్-3-కార్బినోల్, యాంటీ ఆక్సిడెంట్స్ ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి యాంటీ ఏజింగ్ సమస్యను దరి చేరనివ్వవు. క్యాబేజీలోని బీటా కెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా మెరిపిస్తుంది.ద్రాక్ష.. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ద్రాక్షను రోజూ తీసుకోండి. ఫ్రీరాడికల్స్తో పోరాడి చర్మకణాలను నిత్యం ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. మెరుగైన రక్తప్రసరణకు తోడ్పడి చర్మానికి సాగే గుణాన్నిస్తాయి.టొమాటో.. సి విటమిన్, లైకోపిన్ సహా యాంటీఆక్సిడెంట్స్ ఇందులో నిండుగా ఉంటాయి. ఇవి ము ఖంపై ముడతలు, గీతలను త్వరగా రానివ్వవు. ముఖచర్మాన్ని పొడారనివ్వకుండా ఆరోగ్యంగా, తేమగా ఉంచుతాయి. యాంటీ ఏజింగ్కు టొమాటో ఔషధంలా పనిచేస్తుంది.బ్లూబెర్రీ.. యాంటీ ఆక్సిడెంట్స్, సి, ఈ విటమిన్లు మెండుగా ఉండే ఈ పండ్లు ముఖచర్మానికి మృదుత్వాన్ని అందిస్తాయి. వాతావరణ కాలుష్యం, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని సంరక్షించడమే కాకుండా, హైపర్ పిగ్మెంటేషన్ సమస్యను దరిచేరనివ్వవు. సాల్సిలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉండి, చర్మంలోని మృతకణాలను బయటకు పంపుతుంది. ఈ పండ్లలోని సి విటమిన్, యాంతోసయానిన్ శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడి చర్మానికి సాగే గుణాన్ని అందిస్తుంది. వీటిలోనూ.. చేపలు, గుడ్లు, వెల్లుల్లి, సిట్రస్ ఫలాలను రోజూ ఆహారంలో తీసుకుంటే వీటిలో పుష్కలంగా ఉండే కొల్లాజెన్ గుణాన్నిస్తుంది. ఆకుకూరల్లో నీటిశాతం ఎక్కువగా ఉండటంతో ఇవి చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. తాజాగా మెరిసేలా చేసి ముందస్తు వృద్ధాప్యఛాయలను నిరోధిస్తాయి.

# మరకలు పోగొట్టే పంచదార



ఆహారపదార్థాలకు తీపి తెచ్చే పంచదారంటే మెచ్చనిది ఎవరు? కానీ, దీన్ని ఆహారంలో ఎంత తక్కువ వాడితే అంత మంచిదంటారు వైద్యులు.మరి దీన్ని కొంచెం వినియోగిస్తే చాలు...మరెన్నో ప్రయోజనాలూ ఉన్నాయని మీకు తెలుసా? అవేంటంటే... పూలవాజుల్లో నీళ్లు మార్చిన ప్రతిసారీ ఆ నీళ్లలో పావుకప్పు పంచదార కూడా కలిపితే పూలు వాడిపోకుండా తాజాగా ఉంటాయి. బేక్ చేసిన బిస్కెట్లూ, పఫ్లు నిల్వ చేస్తుంటే ఆ డబ్బాలో ఓ చిన్నమూటలో పంచదారని వేసి పెట్టండి. పదార్థాలు నిల్వ వాసన రాకుండా ఉంటాయి. గడ్డిజాతి మొక్కల్ని(పోర్చులాకా, లెమన్గ్రాస్, వీట్గ్రాస్)వంటివి పెంచేటప్పుడు మొదట్లో కొద్దిగా పంచదారని వేయండి. చక్కగా ఏపుగా ఎదుగుతాయి. దుస్తులపై పడ్డ ఆకు మరకలు పోవాలంటే గోరువెచ్చని నీళ్లలో పంచదారని కలిపి ఆ నీళ్లని మరకపై చిలకరించి పావుగంటపాటు వదిలేయాలి. కాసేపటికి సబ్బుతో ఉతికేస్తే మరక మాయమవుతుంది. చేతికంటిన మొండి గ్రీజు మరకలు పోవాలంటే... కొద్దిగా పంచదార చల్లుకుని తర్వాత సబ్బుతో కడిగేసుకుంటే సరి. సులువుగా వదులుతుంది.

## మృతి చెందిన పాఠశాల విద్యార్థిని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 21/అక్షరం న్యూస్: ఈవిద్యా సంవత్సరంలో జి ల్లా పరిషత్ హైస్కూల్ ఎల్లారెడ్డి లో చదివే తొమ్మిదవ తరగతి విద్యార్థిని అవుసుల భ వాని మృతి చెందడంతో అంత్యక్రియల ఖ ర్చులకు గాను ఆ రోజునపాఠశాల ఉపా ధ్యాయ బృందం 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు మృతి చెందిన విద్యార్థి కుటుంబ సభ్యుల ఆర్థక పరిస్థితి సరిగా లేనందున కుటుంబ నివాస షెడ్ నిర్మాణం ఖర్చులకు గాను మంగళవారం పాఠశాలఉపాధ్యాయబృందం5000 రూపా యలువారి కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓవెంకటేశం పాఠశాల ఉపాధ్యాయబృందంతదితరులు ఉన్నారు

## బాధితునికి ఎల్ ఓ సి చెక్ అందజేత



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ జనవరి 21/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ని సదాశివనగర్ మండలం యాచారం గ్రా మానికి చెందిన మాలోత్ సవల్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధప డుతున్నా డు పరిశీలించిన డాక్టర్లు అతనికి ఆపరేష న్ తప్పనిసరని సూచించారు ఆర్థిక ఇబ్బం దులతో బాధపడుతున్న అతని కుటుంబ సభ్యులు ఎంఎల్ఏ మదన్ మోహన్ దృష్టి కి ఈ విషయాన్ని తీసుకురాగావెంటనే స్పం దించినఎమ్మెల్యే ప్రభుత్వంతరపున ఆయ నకు చికిత్స నిమిత్తం 4,25,000 రూపాయ ల ఎల్ఓసి చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా కుటుంబ స భ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు

## పకడ్బందీగా ప్రజాపాలన కార్యక్రమం

**- మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 21/ అక్షరం న్యూస్ :

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తూ అర్హులకు లబ్ధి చేకూరేలా చూస్తామని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంచిరేవుల వార్డు ఆఫీస్, నార్సింగి ప్రైమరీ స్కూల్, కోకపేట్ కమ్యూనిటీ హాల్, మీర్జాగూడ వార్డు ఆఫీస్ లో నార్సింగి మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అధ్యక్షతన వార్డు సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ టి.కృష్ణ మోహన్ రెడ్డి ప్రభుత్వ మార్గదర్శకాలను వార్డు ప్రజలకు వివరించారు. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, దరఖాస్తుదారుల జాబితాను చదివి వినిపించారు. జాబితాలో లేని వారి నుంచి నూతన రేషన్ కార్డు కోసం, రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడానికి, ఇందిరమ్మ ఇండ్ల కోసం, నూతన పెన్షన్ కొరకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ గోపాల విజయ్, స్థానిక కౌన్సిలర్స్ అరికె దుర్గేశ్ యాదవ్, గంగిడి శివారెడ్డి, జి. అరుణ జ్యోతి, జి.వెంకటేష్ యాదవ్, లంకల పద్మ, కుతాటి నరేష్, వివిధ పార్టీ నాయకులు, తహశీల్దార్ గండిపేట, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.


## ఘనంగా తోకల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 21/ అక్షరం న్యూస్ :

రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తోకల శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బాబుల్ రెడ్డినగర్ లో 3 అంగన్వాడి కేంద్రాలలో పిల్లలతో కేక్ కట్ చేయించి పిల్లలకు పలకలు, బిస్కెట్లు, అంగన్ వాడీ టీచర్లకు హాట్ బాక్సులు, జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు హాట్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తోకల శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. నిరంతరం ప్రజల కోసం పరితపించే గొప్ప నాయకుడు తోకల శ్రీనివాస్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి, కే శేఖర్, వీరేష్, శంకర్, మురళి, కిరణ్, రోహిత్, వినయ్, సెంట్రింగ్ శంకర్, సెంట్రింగ్ శేఖర్, అంగన్వాడి టీచర్లు, అనిత, లక్ష్మీ, మాధవి పాల్గొన్నారు.

## తపస్ రాజేంద్రనగర్ మండలం టేబుల్ క్యాలండర్ ను ఆవిష్కరించిన విద్యాధికారి శంకర్ రాథోడ్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 21/ అక్షరం న్యూస్ :

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాజేంద్రనగర్ మండల శాఖ గోడ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్లను తపస్ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి గుంజరి బాలకృష్ణల ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ చేతుల మీదుగా మండల విద్యా వనరుల కేంద్రం రాజేంద్రనగర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ రాథోడ్ మాట్లాడుతూ.. 2025 తపస్ నూతన డైరీని అందించడం సంతోషకరమైన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల బాధ్యులు మండల మహిళా కన్వీనర్ ముద్దం విజయమ్మ, మండల ఉపాధ్యక్షురాలు బి.నాగరాణి, మండల కోశాధికారి ఆవుల అనీల్, మండల కార్యదర్శి ఎంపీ రాజు, మండల సిఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 21/ అక్షరం న్యూస్ : రంగారెడ్డి జిల్లా ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్ పూర్ యూపీహెచ్ సీ, హిమయత్ సాగర్ ఎంపీపీఎస్ లో మేయర్ మద్దెల లత ప్రేమ్ గౌడ్, అధ్యక్షతన వార్డు సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి.శరత్ చంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు వార్డు ప్రజలకు వివరించారు. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, దరఖాస్తుదారుల జాబితాన్ని చదివి వినిపించారు. జాబితాలో లేని వారి నుంచి నూతన రేషన్ కార్డు కొరకు, రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడానికి, ఇందిరమ్మ ఇండ్లు కోసం, నూతన పెన్షన్ కొరకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, స్థానిక కార్పొరేటర్లు రాము, అస్లాం, నిఖిలా రెడ్డి, ప్రశాంత్, కో-సభ్యులు మలాకి రత్నం, వివిధ పార్టీ నాయకులు, తహశీల్దార్ గండిపేట, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ యుగమును తలపిస్తున్న కాంగ్రెస్ పాలన...పరికపల్లి శ్రీనివాస్



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 21 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో ప్రస్తుతం అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలన స్వర్ణ యుగమును తలపిస్తుందని ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధిగమిస్తూ ప్రజా పాలన అందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... ఈనెల 26 నుండి నాలుగు పథకాలను అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం

రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యాచరణను రూపొందించిందని ఆయన తెలిపారు. ఈనెల 26 నుండి ప్రభుత్వం అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకు దరఖాస్తులు ఈ నాలుగు పథకాలకు అర్హులు సంబంధిత అధికారులు తెలిపిన విధంగా దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.

## మూఢనమ్మకాలు సైబర్ నేరాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి ఎస్సై రమేష్



ఓదెల/ జనవరి 21(అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల జీలకుంట గ్రామంలో మూఢనమ్మకాలు సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల నిర్మూలనపై రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాలతో పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ యువకులంతా గంజాయి మత్తుపదార్థాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు ప్రతిక్షణం పిల్లలపై నిగా పెట్టాలని అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అదేవిధంగా గ్రామాలలో మూఢనమ్మకలతో జీవితాలను అంధకారం చేసుకోవద్దని గ్రామంలో ప్రతి ఒక్కరూ గంజాయి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎవరైనా చట్టాన్ని అధిక అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై దీకొండ రమేష్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామంలో మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హుల ఎంపిక

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పథకాల అమలు నిరంతర ప్రక్రియ.
- నూతన కార్యక్రమాల లబ్ధిదారుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి..
- ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం 6వ డివిజన్ లో నిర్వహించిన గ్రామ/ వార్డు సభలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం

6వ డివిజన్ లో నాలుగు నూతన పథకాల అమలుపై నిర్వహించిన గ్రామ/ వార్డు సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నాలుగు పథకాల అర్హుల ప్రాథమిక జాబితాను పరిశీలించి చేర్పులు, మార్పులు ఏవైనా ఉంటే చర్చ పెట్టుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల మార్గదర్శకాలను గ్రామ వాట్సప్ గ్రూపులు, న్యూస్, అధికారుల ద్వారా తెలియజేశామని అన్నారు.4 నూతన కార్యక్రమాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన చేసి లబ్ధిదారుల యొక్క ప్రాథమిక జాబితా గ్రామసభలలో పెడుతున్నామని, ఎక్కడ ఎటువంటి దాపరికాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా ప్రజలకు తెలిసేలా పథకాల అమలు ఉంటుందని, జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే వివరాలు అందించాలని మళ్లీ విచారణ చేయిస్తామని అన్నారు.

ప్రాథమిక జాబితాలో అర్హులు ఎవరైనా లేని పక్షంలో గ్రామ సభలలో లేదా ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాలలో ఉన్న ప్రజా పాలన కేంద్రాలలో మళ్లీ దరఖాస్తులను తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పథకాల లబ్ధి చేకూరుస్తామని అన్నారు. గ్రామ సభ/వార్డు సభల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు, జాబితా లో పేర్లు సరిచూసుకోనుటకు, జాబితాలో పేర్లు లేని వారికి దరఖాస్తు పెట్టుకొనుటకు అధికారులు సహకరిస్తారని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం గ్రామ సభలలో పెట్టిన జాబితా, ప్రాథమిక జాబితా మాత్రమేనని తుది జాబితా కాదని, ప్రజలు ఎవరు ఆందోళన చెందకుండా ఉండాలని, పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ పథకాలు అందుతాయని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం రూరల్ మండల ప్రత్యేక అధికారిణి/జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ కుమార్, ఏపీఎం శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శిగా గుట్ట మీది నరేందర్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 21/ అక్షరం న్యూస్

మణికొండ భారత రాష్ట్ర సమితి యువ నాయకుడు ముఖ్య కార్యదర్శి పదవి నుంచి గుట్టమీది రాఘవేందర్ అనివార్య కారణాలతో తన పదవి నుంచి వైదొలగనున్నట్లు తెలిపారు. ఈ మేరకు విషయాన్ని మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా గుట్టమీది నరేందర్‌కు పదవీ బాధ్యతలు అప్పగించాలని కోరినట్లు తెలిపారు. దీంతో ఏకీభవించిన సీతారాం ధూళిపాళ పార్టీ నాయకులను తీసుకొని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి విషయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుప్పాలగూడకు సముచిత న్యాయం జరుగాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డితో కలిసి ముఖ్య కార్యదర్శి నియామక పత్రాన్ని నరేందర్ కు అందజేశారు. ఈ కార్యక్రమం లో మహిళా విభాగమ అధ్యక్షురాలు పట్లోళ్ల రూపా రెడ్డి, ఉపేంద్ర నాథ్ రెడ్డి, ఆరిఫ్ , అందే లక్ష్మణ్ రావు, సంఘం శ్రీకాంత్, శ్రీధర్, రాజేంద్ర ప్రసాద్, ఏర్పుల శ్రీకాంత్, కీర్తి లత గౌడ్, రేఖ, అన్షు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హుల ఎంపిక..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పథకాల అమలు నిరంతర ప్రక్రియ..
- నూతన కార్యక్రమాల లబ్ధిదారుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి..
- ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం 6వ డివిజన్ లో నిర్వహించిన..
- గ్రామ/ వార్డు సభలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం

6వ డివిజన్ లో నాలుగు నూతన పథకాల అమలుపై నిర్వహించిన గ్రామ/ వార్డు సభలలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నాలుగు పథకాల అర్హుల ప్రాథమిక జాబితాను పరిశీలించి చేర్పులు, మార్పులు ఏవైనా ఉంటే చర్చ పెట్టుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల మార్గదర్శకాలను గ్రామ వాట్సప్ గ్రూపులు, న్యూస్, అధికారుల ద్వారా తెలియజేశామని అన్నారు.4 నూతన కార్యక్రమాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన చేసి లబ్ధిదారుల యొక్క ప్రాథమిక జాబితా గ్రామసభలలో పెడుతున్నామని,

ఎక్కడ ఎటువంటి దాపరికాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా ప్రజలకు తెలిసేలా పథకాల అమలు ఉంటుందని, జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే వివరాలు అందించాలని మళ్లీ విచారణ చేయిస్తామని అన్నారు. ప్రాథమిక జాబితాలో అర్హులు ఎవరైనా లేని పక్షంలో గ్రామ సభలలో లేదా ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాలలో

ఉన్న ప్రజా పాలన కేంద్రాలలో మళ్లీ దరఖాస్తులను తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పథకాల లబ్ది చేకూరుస్తామని అన్నారు. గ్రామ సభ/వార్డు సభల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు, జాబితా లో పేర్లు సరిచూసుకోనుటకు, జాబితాలో పేర్లు లేని వారికి దరఖాస్తు పెట్టుకొనుటకు అధికారులు సహకరిస్తారని కలెక్టర్ తెలిపారు.

ప్రస్తుతం గ్రామ సభలలో పెట్టిన జాబితా, ప్రాథమిక జాబితా మాత్రమేనని తుది జాబితా కాదని, ప్రజలు ఎవరు ఆందోళన చెందకుండా ఉండాలని, పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ పథకాలు అందుతాయని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో ఖమ్మం రూరల్ మండల ప్రత్యేక అధికారిణి/జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ కుమార్, ఏపీఎం శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల నేతన్న కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుంది

–రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కామని వనిత



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జనవరి 21 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా నేతన్న కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత అన్నారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ నిన్నటి రోజున స్వయం సహకార సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా యూనిఫామ్ చీరలు 4.24 కోట్ల మీటర్ల ఆర్డర్ ను అందజేసినందుకు గాను ఏప్రిల్ 30 తేదీ లోపు ఈ చీరలను సిద్ధం కానున్నాయని అన్నారు. సిరిసిల్ల నేతన్నలకు ఆర్డర్ ఇచ్చి ఆదుకున్నందుకు గాను మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు, సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి జిల్లా మహిళా కాంగ్రెస్ పట్టణ పద్మశాలి మహిళా అధ్యక్షురాలు కాముని వనిత కృతజ్ఞతలు తెలిపారు.

# విద్య అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఐఐటి, జేఈఈ ప్రవేశాల ఆన్లైన్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థినులకు నిపుణులతో గైడెన్స్ అందించాలి..
- కళాశాల ప్రాంగణంలో ప్రతి బ్యాచ్ కు గుర్తుగా మొక్కలు నాటాలి..
- డా. బి.ఆర్. అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..





ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21 (అక్షరంన్యూస్)

విద్యార్థినులు విద్యావకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక డా. బి.ఆర్. అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు.

కళాశాలలో డిజిటల్ ల్యాబ్ లో ఆన్ లైన్ ద్వారా ఐఐటి, జేఈఈ వంటి వివిధ పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణను పరిశీలించి, కళాశాలలో మౌళిక సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఐఐటి, జేఈఈ ప్రవేశాలపై ఆన్లైన్ కోచింగ్ తో పాటు వివిధ కెరియర్ గైడెన్స్ పై విద్యార్థులకు నిపుణులచే అవగాహన కల్పించాలని, అదే విధంగా పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణలో కూడా నిపుణులను ఏర్పాటు చేసి పిల్లలకు మెరుగైన అవగాహన అందేలా చూడాలని తెలిపారు.

కళాశాలలో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్లు సరిపోను ఉన్నట్లు, త్రాగునీటికీ ఇబ్బంది లేదని, కిచెన్ రూమ్ వర్షానికి కురుస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలో జిమ్ సామాగ్రి నీడలో ఏర్పాటు చేయాలని, పిల్లలు వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. కళాశాల కాంపౌండ్ చుట్టూ గ్రీనరీ ఉండే విధంగా మొక్కలు నాటాలని, ప్రతి విద్యార్థుల బ్యాచ్ కు గుర్తుగా కిచెన్ గార్డెన్ లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కళాశాలలో ఎక్కడైనా విద్యుత్ లూజ్ వైర్లు ఉంటే గుర్తించి పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో చేపట్టాల్సిన మరమ్మత్తులు, సౌకర్యాల విషయమై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.

ఆడపిల్లలకు గతంలో చదువుకునే అవకాశం ఉండేది కాదని, ప్రస్తుతం ఉన్న విద్య అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. మనం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రతి రోజు గుర్తుకు తెచ్చుకోవాలని, జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత మనం మరో 10 మందికి మార్గదర్శనం చేస్తూ, వారు ఎదిగేలా సహాయ సహకారాలు చేయాలని అన్నారు . మంచి ఆహారం తీసుకుంటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం కలెక్టర్, శిక్షణా సహాయ కలెక్టర్ లు విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, అధ్యాపకులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసులు దాడి..

### రూ.65వేల నగదు 6 సెల్ ఫోన్లు స్వాధీనం..

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ, 21 (అక్షరంన్యూస్)

తల్లాడ : తల్లాడ మండలం నరసరావుపేట గ్రామలోని మొక్క పోచమ్మ ఆలయ గుట్ట సమీపంలో పేకాట స్థావరంపై మంగళవారం తల్లాడ పోలీసులు, టాస్కోర్స్ సిబ్బంది దాడి చేశారు.పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.65 వేల నగదు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి. కొండలరావు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 21/అక్షరం న్యూస్:మండలంలోని ఎక్కపల్లి గ్రా మ మాజీ ఎంపీటీసీ విఠల్ తండ్రిలింగంపేట్ మాజీఎంపీపీముదాంసాయిలు మామ ఇటీ వల మృతి చెందడంతో విషయం తెలుసు కున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మంగళవారం బాధిత కుటుంబ సభ్యుల ను పరామర్శించారు అనంతరం భవానిపే ట్ గ్రామ సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు పుట్నాల మనోహర్ మనుమరాలి నామక రణ మహోత్సవంలో పాల్గొని చిన్నారిని ఆ శీర్వదించారు ఈకార్యక్రమంలో పార్టీ అధ్య క్షుడు దివిటి రమేష్,కొర్పుల్ మాజీ సర్పంచ్ కవిత నర్సింలు మాజీ ఎంపీటీసీలు గన్ను నాయక్,విఠల్,రూపు సింగ్ పార్టీ సీనియర్ నాయకులు గుండ బాలకిషన్ పర్వయ్య సందీప్ సంపత్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి పరం దాములు,బాస్కర్,సాయిలు,సుదర్శన్ తది తరులు పాల్గొన్నారు

## ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు..

ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సిహెచ్. ఆర్. వి. ఫణి0ధర్

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21 (అక్షరంన్యూస్)

“విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజలనుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు. ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది. ఒక్క ముఖ్య విషయం గుర్తుంచుకోండి, ఎవరూ ముఖ్యంగా మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరు. మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి పని.

### మన ఆశ, అత్యాశలే సైబర్ నెరగాళ్ల ఆయుధాలు

కాబట్టి ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకు %ఖీఝఎవ ఎశీశీఎ%, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈమెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకండి, తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోకండి. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, %ష్ష్ష.ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ% ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చెయ్యగలరు. ఆలస్యం విషం, అత్యాశ కొంప ముంచుతుందనే నానుడులను మనసా వాచా కర్మణా నమ్మండి” అని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సిహెచ్.ఆర్.వి.ఫణి0ధర్ తెలిపారు.

## బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు కొనసాగుతున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని గ్రామ సభల వద్ద శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా స్దానిక పోలీసులు ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం పలు గ్రామ సభలు సందర్శించి స్దానిక బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్ హెచ్ ఓ లు , సెక్టార్ పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడారు. ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని మంచుకొండ, మధిర నియోజకవర్గం పరిధిలోని నాగులవంచ, పాలేరు నియోజకవర్గం పరిధిలోని మధులపల్లి గ్రామ సభలను సందర్శించి ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఏదైన సమస్యలకు వెంటనే హాజరు కావాలని ఆదేశించారు.

# ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు జెడ్పి సీఈఓ నరేందర్



ఓదెల/ పెద్దపల్లి జనవరి 21 (అక్షరంన్యూస్)

..రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందుతాయని మండల ప్రత్యేక అధికారి జెడ్పి సీఈవో నరేందర్ తెలిపారు ఈ సందర్భంగా ఓదెల మండలంలో కొమిర భీమరపల్లి, రూప్ నారాయణపేట, బాయమ్మపల్లి, ఉప్పరపల్లి ,గుండ్లపల్లి గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నాలుగు పథకాల అమలకు ప్రజా పాలనలో భాగంగా గ్రామ సభలు నిర్వహించగా భీమరపల్లి గ్రామ సభలో జెడ్పి సీఈవో నరేందర్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనలో నాలుగు పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతాయని వారన్నారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఈ పథకాలలో పేర్లు రానివారు అర్హత ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అదేవిధంగా ఏమన్నా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలలో తెలుపాలని వారన్నారు పలు గ్రామ సభలలో తహసిల్దార్ బి యాకన్న, ఎంపీడీవో జీ తిరుపతి, ఏవో బి భాస్కర్, తోపాటు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీ ఓ షబ్బీర్ పాష వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది పలువురు నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# గురుకులాల్లో ప్రవేశాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం ...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21 (అక్షరంన్యూస్)

గురుకులాల్లో ప్రవేశాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, ఫిబ్రవరి 1 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇంగ్లీష్ మీడియం గురుకుల ప్రవేశాల కొరకు ఎస్సి, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతులలో ఖాళీల కొరకు, గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈ లలో 9వ తరగతి ప్రవేశాలు, టి.జి. టి.డబ్ల్యూ.ఆర్.ఈ.ఐ.ఎస్. ఖమ్మం, పరిగి ఎస్ఓఈ లలో 8వ తరగతి ప్రవేశాలు, రుక్మాపూర్ సైనిక్ స్కూల్ మల్కాజిగిరి ఫైనాన్స్ స్కూల్ లో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులను ఆహ్వానించినట్లు, ఆసక్తి గలవారు ఫిబ్రవరి 1 లోపు కుల, ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుందని, వివరాలకు %https://tgcet.cgg. gov.in% నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భారత సాయుధ బలగాల్లో శిక్షణ పొందిన ప్రదీప్ గౌడ్ కు ఘన "స్వాగతం"

**-ప్రదీప్ గౌడ్ తల్లిదండ్రులను అభినందించిన కౌన్సిలర్**

**-రాజన్న సిరిసిల్ల జిల్లాకే గర్వకారణం**

**-భారతదేశ రక్షణ కొరకు పాటుపడే యువతకు సహాయ సహకారాలు అందజేస్తా**

**-స్థానిక పదవ వార్డ్ బిజెపి కౌన్సిలర్ బోల్లం నాగరాజు గౌడ్**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జనవరి 21 (అక్షరం న్యూస్): భారత దేశ రక్షణ కోసం భారత సాయుధ బలగాల్లో సహస్ర సీమా విభాగంలో అసిస్టెంట్ కమాండర్ స్థాయి హోదా ఉద్యోగం పొంది శిక్షణ పూర్తి చేసుకుని మొట్ట మొదటిసారి తన స్వంత గ్రామమైన సిరిసిల్ల మున్సిపాలిటీ పదో వార్డు చిన్న బోనాల పరిధిలోని ముష్టిపల్లి ముద్దుబిడ్డ కొమిరి ప్రదీప్ గౌడ్ కు స్థానిక పదవ వార్డు బిజెపి కౌన్సిలర్ బోల్లం నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ భారత దేశ రక్షణ కోసం భారతమాత సేవ కోసం ఒక అసిస్టెంట్ కమాండ్ స్థాయి ర్యాంకు కలిగిన ఉద్యోగి మన వార్డు పరిధిలో ఉండడం చాలా గర్వ కారణమని హర్షం వ్యక్తం చేశారు. ప్రదీప్ గౌడ్ మా వృత్తికి చెందిన వ్యక్తి కావడం గర్వకారణమని అన్నారు. ప్రదీప్ గౌడ్ ను ఆదర్శంగా తీసుకొని యువకులందరూ తమ అనుకున్న లక్ష్యాలను సాధించాలని అన్నారు. భారతదేశానికి సేవ చేసే పుత్రుని కన్నందుకు ప్రదీప్ గౌడ్ తల్లిదండ్రులను అభినందించారు. యువత తాము



అనుకున్న లక్ష్యాలను సాధించడానికి విద్యా ఉద్యోగ రంగాల్లో మొదలుకొని భారతదేశ రక్షణ కొరకు పాటుపడే యువకులకు తనకు తోచిన విధముగా సహాయ సహకారాలు అందజేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న బోనాల ముష్టి పెల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి...

- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివ భట్టి విక్రమార్క మల్లు
- పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర
- ప్రక్రియ ప్రజలు ఆందోళన చెందవద్దు..
- దరఖాస్తులు సమర్పణ కు చివరి తేదీ ఏమీ లేదు, అపోహలు, తప్పుడు వార్తలు నమ్మవద్దు..
- గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదు, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమే..
- గ్రామ సభల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు, సి.ఎస్..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21 (అక్షరంన్యూస్)

పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలని, పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు

రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి గ్రామ సభల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, 4 నూతన పథకాల అమలు కోసం నేడు గ్రామ సభలు ప్రారంభించి రాష్ట్రంలో మొదటి రోజు 4938 గ్రామ/ వార్డు సభలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామ సభలలో ప్రదర్శించిన పథకాల అర్హుల ప్రాథమిక జాబితాలో అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా స్వీకరించి విచారణ చేపట్టాలని, అనర్హులుగా తేలితే జాబితా నుంచి తొలగించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదని, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమేనని ప్రజలకు తెలియజేయాలని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు తీసుకుంటామని విచారించి అర్హులకు తప్పనిసరిగా పథకాలు అందిస్తామని ప్రజలకు స్పష్టంగా అధికారులు తెలుపాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వం అమలు చేసే ప్రజా సంక్షేమ కార్యక్రమాల లబ్ధి పొందాలంటే ప్రజలు ఎప్పుడైనా మండలాలు , మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించ వచ్చని అన్నారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అర్హులను ఎంపిక చేసి పథకాలను వర్తింప చేయడం జరుగుతుందని అన్నారు.

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మన రాష్ట్రంలో 91 లక్షల తెల్ల రేషన్ కార్డులు 2 కోట్ల 80 లక్షల లబ్ధిదారులతో ఉన్నాయని, గత 10 సంవత్సరాలలో నూతన రేషన్ కార్డులు జారీ చేయని కారణంగా ప్రస్తుతం ప్రజల నుంచి అధికంగా డిమాండ్ ఉందని అన్నారు. ప్రజా పాలన, మీసేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమానికి రేషన్ కార్డు లింక్ ఉండటంతో అర్హులందరికీ రేషన్ కార్డు జారి అయ్యేలా చూడాలని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రజలకు విశ్వాసం కల్పించాలని, నూతన దరఖాస్తులను స్వీకరించాలని, మన దగ్గరకు వచ్చిన ప్రతి దరఖాస్తును విచారించి అర్హత ఉంటే రేషన్ కార్డు జారీ చేయాలని మంత్రి తెలిపారు.

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే అనంతరం ఇండ్లు లేని దాదాపు 30 లక్షలమంది అర్హులను గుర్తించి వివరాలు జిల్లాలకు పంపామని, వీరిలో ఇంటి స్థలం ఉన్నవారిలో ప్రాధాన్యత క్రమం లో నిరుపేదలను మొదటి విడత కింద తీసుకొని ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో మొదటి రోజు 208 గ్రామ పంచాయతీలలో, 42 మున్సిపల్ వార్డులలో మొత్తం 250 సభలు ప్రశాంతంగా జరిగాయని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు అధికంగా దరఖాస్తులు అందించారని, ప్రతి దరఖాస్తులు పరిశీలిస్తూ విచారించి అర్హులైన ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# మైనారిటీ గురుకులపాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**ప్రిన్సిపల్ : మొహమ్మద్ రఫత్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 21/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో 2025- 26 విద్యా సంవత్సరా నికి గా న ం అ డ ి ్మ ష ్ న ్ల ప్రారంభమయ్యాయని ప్రిన్సిపల్ మహమ్మద్ రఫత్ తెలిపారు 5వ తరగతిలో పూర్తి 40 సీట్లతో పాటు 67 8 9 తరగతుల్లో పరిమిత సంఖ్యలో బ్యాక్ లాగ్ మైనారిటీ కేటగిరి సీట్లకు దరఖాస్తులు చే సుకోవాలని సూచించారు2024 -25విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు 5వతరగతిలో ప్రవేశానికి అర్హు లని తెలిపారు 5వ తరగతిలో మొత్తం 40 సీట్లకు గాను 30 సీట్లు మైనారిటీ విద్యార్థు లకు 5 సీట్లు బీసీలకు 2 సీట్లు ఎస్సీలకు 2 సీట్లు ఎస్టీలకు ఓసిలకు1 సీటు చొప్పున కే టాయించడం జరుగుతుందన్నారు మైనారి టీ విద్యార్థులకు ముందు వచ్చిన వారికి ముందుగా సీట్లు కేటాయించే విధానం అ మలు చేయబడుతుందన్నారు నాన్ మై నార్టీ సీట్లకు వచ్చిన దరఖాస్తుల్లో లక్కి డిప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం జ రుగుతుందన్నారు పాఠశాలలో విద్యార్థు లకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన బో ధన పోషకాహారంతో కూడినసంపూర్ణ భోజ నంఉచితంగా స్కూల్ యూనిఫామ్ స్పో ర్ట్స్ డ్రెస్ పాఠ్యపుస్తకాలురాత పుస్తకాలు కాస్మోటిక్ కిట్స్ ఉచితంగా అందజేయబడ తాయని తెలిపారు ముస్లిం విద్యార్థులకు ఉదయం అరబిక్ క్లాసులు ఉంటాయని 24 గంటలు వైద్య సేవల కోసం స్టాఫ్ నర్స్ పాఠ శాలలో అందుబాటులో ఉంటారని అలాగే క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు ఆసక్తి అర్హత కల అభ్యర్థులు అ డ్మిషన్ల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసు కోవాలని పాఠశాలలో ఉచితంగా ఆన్ లైన్ దరఖాస్తు చేయడం జరుగుతుందని తెలి పారు వివరాలకు 7331170815 97053 46569 సంప్రదించాలని సూచించారు

# గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/జనవరి 21/అక్షరం న్యూస్:కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మునిసిపల్ పరిధిలోని గండిమాసానిపేట గ్రామ గీత పారిశ్రామిక సహకార సంఘం ఎ న్నిక మంగళవారం సాయ గౌడ్ ఆధ్వర్యం లో నిర్వహించారు ఈ ఎన్నికల్లో 16 మంది సభ్యులతో ఏకగ్రీవంగా నూతన కమిటీని సభ్యులు ఎన్నుకున్నారు కమిటీ అధ్యక్షు డిగాదోనుగామ ప్రభాకర్ గౌడ్ ఉపాధ్యక్షుడి గాగడ్డంజగన్ గౌడ్ కార్యదర్శిగాదోనుగామ విటల్ గౌడ్ డైరెక్టర్లుగా జివిట్టల్ గౌడ్ బి కు మార్ గౌడ్ లనుఏకగ్రీవంగాఎన్నుకున్నారు.

# రెండు వేర్వేరు కేసుల్లో ఇద్దరికి రిమాండ్

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షర%శీ% న్యూస్) జనవరి 21 : వేరు వేరు అత్యాచార కేసుల్లో ఇద్దరిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి... జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ భాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన కేసులో ధరావత్ సందీప్ ను స్టేషన్ ఘనాపూర్ ఏసీపీ భీమ్ శర్మ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. అదే విధంగా మరో కేసులో ఇదే మండలంలోని మరో గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన మొగిలి రాకేష్ ను కూడా ఫోక్సో కేసులో రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు

# ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయానికి వచ్చిన సినీహీరో నాగచైతన్య

టాలీవుడ్ యాక్టర్ నాగచైతన్య ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో సందడి చేశాడు. తన డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేయించుకోవడా నికి ఆర్టీవో కార్యాలయానికి వచ్చాడు. నాగచైతన్య రెన్యూవల్ కోసం ఆర్టీఏ జాయింట్ కమిషనర్ రమేశ్‌ను కలిశాడు. ఈ మేరకు రవాణా శాఖ అధికారులు నాగచైతన్యను డ్రైవింగ్ లైసెన్స్ వివరాలు తెలుసు కుని రెన్యూవల్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా చైతూను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో ఆర్టీవో కార్యాలయానికి తరలివచ్చారు. నాగచైతన్య ప్రస్తుతం తండేల్ సినిమాలో నటిస్తు న్నాడు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీకి చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేసేందుకు రెడీ అవుతున్నారు.

# ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన సైఫ్

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. గత వారం సైఫ్ ఇంటికి చోరీకి వచ్చిన దుండగుడు నటుడిపై కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే. దాడి అనంతరం తీవ్ర గాయాలతో లీలావతి ఆసుపత్రిలో చేరారు. అక్కడ ఆయనకు వైద్యులు శస్త్రచికిత్స చేశారు. ఆరు రోజుల చికిత్స అనంతరం ఇవాళ డిశ్చార్జ్ అయ్యారు. వారం పాటు పూర్తి బెడ్ రెస్ట్ తీసుకోవాలని సైఫ్‌కు వైద్యులు సూచించారు. అదేవిధంగా ఇన్ఫెక్షన్ అవ్వకుండా ఉండేందుకు ఎక్కువమంది ఆయన వద్దకు రాకుండా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈనెల 16న సైఫ్ ఇంటికి చోరీకి వెళ్లిన దుండగులు ఆయనపై కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరుసార్లు సైఫ్‌ను దుండగుడు కత్తితో పొడిచాడు. గురువారం తెల్లవారుజామున 2:30 ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు వెంటనే సైఫ్‌ను ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ నటుడికి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు. మరోవైపు సైఫ్‌పై దాడి కేసులో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్‌ను శనివారం అర్ధరాత్రి 2.50గంటలకు థానేలోని హిరానంది ప్రాంతంలో అరెస్టు చేసి విచారిస్తున్నారు. విచారణలో భాగంగా క్రైమ్‌సీన్ రీక్రియేషన్ కోసం నిందితుడిని సైఫ్ ఇంటి వద్దకు తీసుకెళ్లారు. నిందితుడి వేలిముద్రలను కూడా తీసుకున్నారు.

# బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించాం : దిల్‌రాజ్ భార్య

ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, ఆఫీసుల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తు న్నారని తెలిసిందే. హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి.

# హైదరాబాద్ సీపీకి మళ్లీ ఫిర్యాదు చేసిన మాధవీలత



బీజేపీ నేత, సినీ నటి మాధవీలత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి మధ్య నెలకొన్న వివాదం మరింత ముదురుతోంది. తనను ప్రాస్టిట్యూట్ అంటూ పరుష పదజాలంతో దూషించిన జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఇప్పటికే మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా), తెలుగు ఫిలిం ఛాంబర్‌కు మాధవీలత ఇప్పటికే ఫిర్యాదు చేశారు. తాజాగా జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ సీపీకి కూడా ఫిర్యాదు చేశారు. జేసీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జేసీ మాటలతో తాను, తన కుటుంబం ఎంతగానో ఇబ్బంది పడిందని ఈ సందర్భంగా మాధవీలత అన్నారు. క్షమాపణ చెప్పానంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. నాయకులు ఇలాంటి భాష మాట్లాడితే ఎలా అని నిలదీశారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలోని జేసీ పార్క్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. అయితే ఆ వేడుకలకు వెళ్లవద్దని.. అక్కడ మహిళలకు రక్షణ ఉండదని మాధవీలత ఒక వీడియో రిలీజ్ చేశారు. దీనిపై జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మాధవీలత ఒక సినిమా యాక్టర్ అని.. యాక్టర్స్ అంతా ప్రాస్టిట్యూట్స్‌నే అని పరుష పదజాలంతో విమర్శించారు. జేసీ చేసిన ఈ వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. దీనిపై బీజేపీ నాయకులు మండిపడ్డారు. దీంతో వెనక్కి తగ్గిన జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. తన వయసు 72 సంవత్సరాలు అని.. ఆవేశంలో అలా మాట్లాడానే తప్ప ఎవరినీ కించపరచాలనే ఉద్దేశంతో మాట్లాడలేదని వివరించారు. ఎవరి బతుకుదెరువు వారిదేనని అన్నారు. మాధవీలతపై తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని తెలిపారు. మాధవీలతను క్షమాపణలు కోరారు. జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెప్పడంతో ఈ వివాదం ముగిసిపోతుందని అంతా అనుకున్నారు. కానీ మాధవీలత మాత్రం జేసీని క్షమించలేదు. ఆ విషయాన్ని ఎంతలా మరిచిపోదామన్న తన వల్ల కావడం లేదని అప్పట్లోనే ఒక వీడియోను కూడా రిలీజ్ చేశారు. ' చాలా ప్రయత్నం చేశా.. కానీ నేను మనిషినే.. నా ఆత్మ గౌరవం మీద జరిగిన దాడి.. నాకున్న బాధను వర్ణించే పదాలు లేవు. ప్రతిక్షణం వేదనతో నిండి ఉంది. కోపం, నిరాశ, ఆవేదన, దుఃఖం.. అన్నీ ఒకేసారి నన్ను కుదిపేస్తున్నాయి.' అని మాధవీలత అన్నారు. ఎన్నోసార్లు ఎందరో తన ఆత్మవిశ్వాసాన్ని చిదిమివేయాలని ప్రయత్నం చేశారని.. పదే పదే ఇవే మాటలన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఇటీవల జేసీ ప్రభాకర్ రెడ్డిపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా), ఫిలిం ఛాంబర్‌లో మాధవీలత ఫిర్యాదు చేశారు. తాజాగా జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ సీపీకి కూడా ఫిర్యాదు చేశారు.

# విజయ్ సినిమా టీజర్ రెడీ



ఫ్యామిలీ స్టార్ సినిమా తర్వాత విజయ్ దేవరకొండ కాంపౌండ్ నుంచి వరుస సినిమాలు రాబోతున్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న వీడీ12. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని ఇప్పటికే వార్తలు రాగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా ప్రస్తుతం ఈ సినిమా టీజర్ ఎప్పుడనే వార్త బయటకు వచ్చింది. ఈ మూవీ టీజర్ రెడీ అయింది. ఫిబ్రవరి 7న టీజర్ విడుదల చేసే ప్లాన్‌లో ఉన్నారు. టీజర్‌లో విడుదల తేదీ చెప్పబోతున్నారంటూ.. మే 30 డేట్‌ను మరోసారి గుర్తు చేసింది పీఆర్ టీం. ఇంకేంటి మరి త్వరలోనే వీడీ12 టీజర్ రాబోతుందన్నమాట. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. వీడీ 12లో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. ఇందులో విజయ్ దేవరకొండ పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడని సమాచారం. విజయ్ దేవరకొండ ఈ ప్రాజెక్టుతోపాటు రాజావారు రాణిగారు ఫేం రవికిరణ్ కోలా దర్శకత్వంలో సినిమా కూడా చేస్తున్నాడు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తోంది.

# షమి ఫిట్‌గా ఉన్నందుకు ఆనందంగా ఉంది

**భారత మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ**

చాలాకాలం తర్వాత టీమిండియా సీనియర్ ఫాస్ట్‌బౌలర్ మహమ్మద్ షమీ మళ్లీ భారత జెర్సీలో కనిపించబోతున్నాడు. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ అనంతరం గాయంతో జట్టుకు దూరంగా ఉన్న షమి, ఇప్పుడు 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ముంగిట పునరాగమనం చేయడానికి సిద్ధమయ్యాడు. ఇంగ్లాండ్‌తో జరుగనున్న టీ20 సిరీస్, వన్డే సిరీస్‌తో పాటు తర్వాత జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం కూడా అతడు ఎంపికయ్యాడు. షమి రీ ఎంట్రీపై భారత మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ సంతోషాన్ని వ్యక్తం చేశాడు. షమి జట్టులో చేరడంతో టీమ్‌ఇండియా బలం మరింత పెరిగిందని ఆయన చెప్పారు. షమి ఫిట్‌గా ఉన్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. అతను జస్‌ప్రీత్ బుమ్రా తర్వాత భారతదేశంలో బౌలర్ అని నేను భావిస్తున్నాను. షమి కొంత భయాందోళనతో ఉండవచ్చు, ఎందుకంటే మోకాలి గాయం తర్వాత చాలా కాలం క్రికెట్ ఆడడం. కానీ దేశవాళీ క్రికెట్లో బెంగాల్ తరపున ఆడడం అతడికి ఎంతో అనుకూలంగా ఉంటుందని నేను నమ్ముతాను. ఈ అనుభవం రాబోయే మ్యాచ్‌ల్లో అతడికి ఎంతో ఉపయోగపడుతుంది. షమి జట్టులోకి రావడం, బుమ్రాపై భారం తగ్గించడంతో టీమ్‌ఇండియా ప్రదర్శన మెరుగుపడుతుంది. బుమ్రా ఒక ఎండ్ నుంచి, షమి మరో ఎండ్ నుంచి బౌలింగ్ చేయడం విశేషంగా ఉంటుంది. ఈ ద్వయం టెస్టు క్రికెట్లో కూడా సక్సెస్ అయ్యింది" అని గంగూలీ పేర్కొన్నాడు. ఇటీవల ముగిసిన బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో జస్‌ప్రీత్ బుమ్రా పేస్ బౌలింగ్‌లో పెద్ద భారం మోశాడు.అతను ఎక్కువ పని భారం ఉన్న కారణంగా గాయపడ్డాడు. బుమ్రా ఫిట్‌నెస్ గురించి ఆందోళన ఉండగా, షమి తిరిగి జట్టులో చేరడం టీమ్‌ఇండియాకు ఎంతో ఊరట కలిగించిందని చెప్పవచ్చు. ఈవేళ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో బుమ్రా కూడా ఉన్నాడు, అతడు ఫిట్‌గా ఇంగ్లాండ్‌తో మూడో వన్డేలో ఆడనున్నాడు.

# వైరా మున్సిపాలిటీ పరిధిలో గ్రామాల్లో గ్రామ సభలు ప్రారంభం..

**24 దాకా నిర్వహణ. 4 పథకాల కోసం అర్హుల గుర్తింపు..**

**అర్హత ఉన్నా పేర్లు లేకపోతే మళ్లీ దరఖాస్తుల స్వీకరణ..**

**గ్రామసభల్లో జాబితా ప్రదర్శన 26న పథకాల ప్రారంభం..**



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 21 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఒకటి నుంచి ఏడు వార్డులలో గ్రామసభలు నేటి నుండి ప్రారంభమయ్యాయి 24 దాకా నిర్వహించి నాలుగు పథకాల కోసం అర్హులను గుర్తిస్తారని కమిషనర్ వేణు మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ తెలిపారు. ఒకటో వార్డు బాల యేసు ప్రాంగణంలో ఐదో వార్డు సాయిబాబా మందిరంలో ఆరో వార్డు ఏడో వార్డు బ్రాహ్మణ పెల్లి సిరి స్కూల్ జరిగిన గ్రామ సభల్లో వార్డ్ ఆఫీసర్లు ఐ భాస్కర్ పద్మ ప్రదీప్ లక్ష్మిఎస్కె భాషా సాహెబ్ పినరసింహారావు కౌన్సిలర్లు మరికంటి డిడి కుమారి మాదినేని సునీత లగడపాటి లక్ష్మీరాజ్యం పనితి ఉష ఆధ్వర్యంలో వార్డు సభ నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆయా గ్రామసభల్లో రేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు లిస్ట్ లో పేరు లేని వారు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు4ప్రతిష్ఠాత్మక పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించేందుకు గ్రామసభల నిర్వహిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లు రైతుభరోసాకొత్త రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు మంగళవారం నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించనున్నారు. అనంతరం.. ఈ పథకాలను 26న ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించనుంది. ప్రజాపాలన దరఖాస్తులు, గతంలో మీ-సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కులగణన, ప్రభుత్వం వద్ద ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్ధిదారుల తాత్కాలిక జాబితా సిద్ధం చేశారు. దాని ఆధారంగా ఆయా కుటుంబాల ద్వారా సమగ్ర సమాచారం రాబట్టారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో కార్యదర్శుల సమక్షంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవోల సహకారంతో సర్వే నిర్వహించారు. నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లో ప్రజల ముందు వెల్లడిస్తారు. అక్కడ వచ్చే అభ్యంతరాలుఅభ్యర్థనలను ఆధారంగా చేసుకొని తుది అర్హులజాబితాను సిద్ధం చేశారుసాగుకు యోగ్యమైన భూమికి ఎకరాకు ఏడాదికి రైతుభరోసా కింద రూ.12వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని ఉపాధి కూలీలకు ఏటా రూ.12వేలు రెండు విడతల్లో అందించనున్నారు. నిరుడు కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వారికే ఇందిరమ్మ భరోసా పథకం వర్తించనుంది. ఇక ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు ఇందిరమ్మ ఇళ్లు అందనున్నాయి. ప్రజాపాలన కులగణన సర్వేతోపాటు 2014నుంచి ఇప్పటివరకు కొత్తరేషన్ కార్డులకోసం మీసేవ ద్వారా సమర్పించిన దరఖాస్తులను సాంకేతిక సమాచారం ద్వారా అర్హులను గుర్తించారు. వాటి ఆధారంగా ఆ కుటుంబాల వద్దకువెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. గ్రామ, వార్డు సభల్లో ఆమోదం తర్వాత కొత్తకార్డుల జారీకి చర్యలు చేపట్టారు. ఇదిలాఉండగాసర్వేలో పేర్లు రానివారు తిరిగి గ్రామసభల్లో దరఖాస్తులు సమర్పించొచ్చునని కమిషనర్ వేణు అధికారులు చెబుతున్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ప్రజలకు వారు భరోసా కల్పిస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో ఎంపీడీవో ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు వైరా మున్సిపాలిటీ పరిధిలో జరిగిన వార్డు సభల్లో గ్రామ సభ ప్రత్యేక అధికారి ఇటుకల భాస్కర్ మున్సిపల్ శాఖ అధికారులు ఇందిరమ్మ వార్డు కమిటీ సభ్యులు ఆయా వార్డుల్లో ఉన్న ప్రజలు పాల్గొన్నారు వార్డు సభలకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది.

# కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహార శైలిపై మండిపడ్డ.. ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్



చెప్పేది కొండంత చేసేది గోరంత అంటూ ప్రభుత్వ హామీల అమలు పై వ్యాఖ్యానించారు.

మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21 (అక్షరంన్యూస్)

తెలంగాణ భవన్, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మంగళవారం తెలంగాణ భవన్ ఖమ్మం బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశం నందు ఎమ్మెల్సీ %ఠ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ, అనేక రకాల అబద్ధాలు ఆడి అమలు చేయలేనటువంటి హామీలను కూడా వారి యొక్క మేనిఫెస్టోలో చేర్చి ఒక అబద్ధాల పునాదుల మీద ఏర్పడింది కాంగ్రెస్ ప్రభుత్వం.- మా నాయకుడు కేసీఆర్ గారు ప్రభుత్వం ఇప్పుడే ఏర్పడ్డది దానికి ఒక లక్ష్యం, దిశా నిర్దేశం చేసుకోవడానికి కొంత టైం ఇవ్వాలని మాకు చెప్పారు. - ఒక ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీల మీద మనం ప్రజల తరపున ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉన్నది - కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చి పన్నెండు నెలలు గడుస్తున్నా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు.

- ఇచ్చిన హామీలను అమలు పర్చడంలో కూడా కుట్రలకు తెరలేపారు.. - కాంగ్రెస్ ప్రబుత్వమే అబద్దాల పునాదుల మీద ఏర్పడింది.

- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముళ్లకంచెలు తొలగిస్తామని చెప్పి ఇప్పుడు అదే ముళ్లకంచెలతో రాష్ట్రంలో అడుగడుగుగా ప్రజాస్వామ్య హొక్కులను హరిస్తున్నారు.

- గిరిజనుల ఓట్లతో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఉక్కుపాదంతో వారిని అనిచివేస్తుంది.- లగచర్ల ఘటనలో ఇప్పటికి గిరిజనులు జైళ్లలొ మగ్గుతున్నారు.

- ఇందిరమ్మ రాజ్యం పేరుతో తెలంగాణాలో మరో ఎమర్జెన్సీ నడుస్తుంది.- ప్రతిపక్షాలపై అక్రమకేసులు పెట్టి వేదిస్తున్నారు%ఔ%- మా నాయకులు కేటిఆర్, హారీష్‌రావు గారి పై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. అరెస్టు చేయడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నారు..- నిన్న నల్లమల లో మైనింగ్ మాఫియాకు వ్యతిరేకంగా ఆ ప్రాంత ప్రజలు తిరగబడ్డారు. మైనింగ్ ఇక్కడ తవ్వొద్దు అని చెప్పి పెద్ద ఎత్తున గొడవ చేశారు. - వేలాది ఆటో కుటుంబాలు రోడ్డున పడ్డాయి.- ఇల్లందులో సుమంత్ అనే తమ్ముడు కిస్తీలు కట్టలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన మీరందరూ చూశారు.- ఒక్క సుమంతే కాదు, ఈ రాష్ట్రంలో అనేకమంది ఆటో బిడ్డలు బలిదానాలు చేసుకుంటున్నారు.

- చేనేత కార్మికుల సిరిసిల్లలో ఏ విధంగా చేసుకున్నారో అదే విధంగా ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఆటో కుటుంబాలు ఆత్మహత్య చేసుకుంటున్నారు.

- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ దగ్గర నుంచి ఎటువంటి స్కీము ఇంప్లిమెంట్ చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు - ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా తన క్యూ న్యూస్ ఛానల్ నందు కాంగ్రెస్ పార్టీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు, చూపించిన నిజాలు, వారు మంత్రి పదవిలో విఫలమయ్యారా సఫలమయ్యారా అనే సర్వే దీనికి నిదర్శనం. ప్రజలే నిగ్గు తేల్చారు.- ప్రజలు ఇది గమనించాలి, అన్ని అవతతవకలకు, హామీల ఎగ్గొట్టడం లో రేసులో ముందున్న కాంగ్రెస్ పార్టీ గురించి ప్రజలందరూ తెలుసుకోవాలి.- డైవర్షన్ పాలిటిక్స్ లో దేశంలో అవార్డులు పెడితే మొట్టమొదటి అవార్డు తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది

ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వెంకట వీరయ్య మాట్లాడుతూ..- ఈరోజు నాలుగు అంశాలపై ప్రతి గ్రామం యూనిట్ గా గ్రామ సభలు జరుగుతున్నాయి.

- 24వ తేదీ వరకు ఈ గ్రామసభలు జరిపి వాటిలో నుండి అర్హులైన వారిని తీస్తారు.- ఆ గ్రామసభ లోనే ఒక లిస్ట్ పట్టుకొని అర్హుల జాబితా చదువుతున్నారు.

- ఇది అంతా అప్రజా స్వామికం. - ఎన్నిసార్లు ఈ పేద ప్రజలు దరఖాస్తులు చేయాలి, ప్రజా పాలన దరఖాస్తులు, మరల మీసేవ యందు దరఖాస్తులు, ఇదేం చోద్యం.- బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గృహలక్ష్మి అనే పథకం కోసం కేవలం అధికారులు మాత్రమే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేశారు . దాని తర్వాత ప్రతి ప్రజా ప్రతినిధి ని ఇన్వాల్వ్ చేశారు. - ఇప్పుడు ముందుగానే ఇందిరమ్మ కమిటీలు నిర్ధారణ చేస్తున్నారు. కేవలం కాంగ్రెస్ కార్యకర్తల చే ఏర్పాటు చేయబడ్డ ఈ కమిటీలు అవసరమా?

- ప్రభుత్వ నిర్లక్ష్యం, మంత్రుల మధ్య ఐక్యత లేకపోవడం వల్లే ప్రభుత్వం హామీలను నెరవర్చలేకపోతుంది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, మధిర నియోజకవర్గ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# 13 ఏళ్ల తర్వాత దేశవాళి టోర్నీల్లోకి కోహ్లీ

టీమ్‌ఇండియా రన్నింగ్ మెషిన్ విరాట్ కోహ్లీ 13 ఏళ్ల తర్వాత రంజీ ట్రోఫీలో బరిలో దిగనున్నాడు. గతకొంతకాలంగా ఫామ్? లేమితో సతమతమవుతున్న ఈ స్టార్ క్రికెటర్?, తన పెర్ఫామెన్స్?ను మెరుగుపరుచుకునేందుకు సిద్ధమయ్యాడు. 2012లో చివరగా రంజీ మ్యాచ్ ఆడాడు. మళ్లీ ఇన్నేళ్లకు ఇప్పుడు ఈ ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీలో ఆడనున్నాడు. ఇక జనవరి 30 నుంచి రైల్వేస్‌తో జరగనున్న చివరి లీగ్ మ్యాచ్‌లో దిల్లీ తరఫున బరిలోకి దిగనున్నాడు. అంతకుముందు జనవరి 23 నుంచి దిల్లీ, సౌరాష్ట్ర మ్యాచ్ మొదలవనుంది. అయితే మెడనొప్పి కారణంగా విరాట్ ఈ మ్యాచ్ ఆడట్లేదు. కానీ రైల్వేస్‌తో మ్యాచ్‌కు మాత్రం అందుబాటులో ఉంటానంటూ దిల్లీ క్రికెట్ అసోసియేషన్‌కు సమాచారం అందించాడు. దిల్లీ టీమ్ హెడ్ కోచ్ శరణ్‌దీప్ సింగ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. మరోవైపు అంతర్జాతీయ మ్యాచ్‌లు లేని టైమ్?లో అందుబాటులో ఉంటే ప్లేయర్లు తప్పకుండా దేశవాళీ లీగ్‌ల్లో ఆడాలని ఇటీవల బీసీసీఐ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో స్టార్ క్రికెటర్లకు మినహాయింపులు ఉండవని పేర్కొంది. దీంతో రోహిత్ శర్మతో పాటు రవీంద్ర జడేజా, రిషబ్ పంత్, శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ లాంటి ఆటగాళ్లు రంజీ ట్రోఫీలో ఆడనున్నారు. గతేడాది 10 టెస్టుల్లో విరాట్ కోహ్లీ 24.52 సగటుతో కేవలం 417 పరుగులు మాత్రమే చేశాడు. అందులో ఒక శతకం, ఒక హాఫ్ సెంచరీ ఉంది. ఓవరాల్ గా అన్ని ఫార్మాట్లలో కలిపి గతేడాది 32 ఇన్నింగ్స్ ల్లో 21.83 సగటుతో కేవలం 655 పరుగులు మాత్రమే చేసి విఫలమయ్యాడు. మరోవైపు, పేలవ ఫామ్?తో ఇబ్బందిపడుతున్న కోహ్లీకి భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ మద్దతుగా నిలిచాడు. కోహ్లీ మంచి ఫిట్?నెస్?తో ఉన్నాడని, అతడు మరికొన్నేళ్లు క్రికెట్ ఆడొచ్చని అభిప్రాయపడ్డాడు. "నేను ఇప్పటికీ కోహ్లీకి మద్దతు ఇస్తున్నాను. 36 ఏళ్ల వయసులో కూడా అతను ఎప్పటిలాగే ఫిట్?గా ఉన్నాడు. అతని ఫిట్?నెస్ స్థాయిలు అద్భుతంగా ఉన్నాయి." అని బంగర్ అన్నాడు..

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609